



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

19వ వసంతంలోకి ...

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

మంగళవారం 6 జనవరి 2026 పేజీలు 11


## కొండెక్కిన కోడి ధర..

◆ మార్కెట్లో రూ.300 లకు కిలో చికెన్



పెద్దేముల్,మేజర్ న్యూస్ (జనవరి 05): కోడి మాంసం ధర కొడెక్కింది . గత నెల రోజుల క్రితం రూ.260 ధర పలకిన చికెన్ నేడు రూ.300లకు కిలో చేరుకుంది. దీంతో సామాన్య ప్రజలు కొనలేక అయ్యో అంటున్నారు. నూతన సంవత్సరం ఆరంభంలోనే ధర ట్రిబుల్ సెంచరి కొట్టింది. మూడు నెలలుగా రూ.250 నుండి రూ.260 వద్ద కొనసాగుతున్న ధర సుమారు రెండు వారాల వ్యవదిలో రూ.300లకు కిలో చేరింది. ఇప్పటికే గడ్డు ధరలు కూడ భగ్గు మంటున్నాయి. పెరిగిన మాంసం, గుడ్డు ధరలతో కల్లుతిరుగుతున్నామయని వినియోగదారులు వాపోతున్నారు.

## తాండూరు మున్సిపల్ పీఠంపై ప్రధాన పార్టీల్లో హేమాహేమీల

# తీవ్ర పోటీ

- పోటీకి సిద్ధం అవుతున్న పలువురు నేతలు
- తాండూరు మున్సిపల్ దాదాపుగా బీసీ లకు రిజర్వు..?
- ఇందులో మెన్-ఉమెన్ అనేది సీఎం కార్యాలయంలో నిర్వహించే లాటరీలో ఎవరు అనేది తేలనున్న భవిష్యత్తు
- అధికార కాంగ్రెస్ పార్టీలో ఐదుగురు పోటీ
- బిఆర్ఎస్ పార్టీ నుంచి ఒకరు లేక ఇద్దరు పోటీ
- బీజేపీ లో నామమాత్రమే పోటీ
- 11వ తేదీ తర్వాత తేలనున్న రిజర్వేషన్లు
- గల్లిగల్లిలో నేనంటే-నేనే అంటూ సోషల్ మీడియాలో అదరగొడుతున్న కొందరు చిట్టి లీడర్స్
- ఇటీవల జరిగిన జీపీ ఎన్నికల్లో వచ్చిన రిజల్ట్ మేరకు కొత్త నేతలను కోరుకోనున్న జనం

2లో




## జీరామ్‌జీ పథకంపై దుష్పచారం మానుకోవాలి

◆ చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి5): జీరామ్‌జీ పథకం సవరించామని, ఉపాధి హామీ పథకం పేరు తొలగించలేదని చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి స్పష్టం చేశారు. చేవెళ్లలో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ....ఉపాధి హామీ పథకం 1845లో బ్రిటిష్ ప్రభుత్వం ప్రవేశపెట్టి కరువు వచ్చినప్పుడల్లా బిక్షా వేసేదని గుర్తు చేశారు. డా.బీఆర్ అంబేద్కర్ మిగతా 2లో



## తెలంగాణలో స్మార్ట్ గ్రీన్ ఆక్వాకల్చర్ ఏర్పాటు అభినందనీయం

◆ కేంద్ర మంత్రులు రాజీవ్ రాజన్ సింగ్, జి.కిషన్ రెడ్డి






కందుకూరు, మేజర్ న్యూస్ (జనవరి 05): పసిఫిక్ మహాసముద్రంలో దొరికే ఔషధ గుణాలు కలిగిన చేపలను తెలంగాణలోని కందుకూరు మండలంలో పెంచడం చాలా గొప్ప విషయమని కేంద్ర మత్స్య , పశుసంవర్ధక శాఖామంత్రి రాజీవ్ రాజన్ సింగ్, కేంద్ర బొగ్గు గనుల సహాయ మంత్రి కిషన్ రెడ్డి అన్నారు . తెలంగాణ రాష్ట్రం రంగారెడ్డి జిల్లా, కందుకూరు మండలం కొత్తూరు రెవిన్యూ గూడూర్ గేట్ సమీపములో సోమవారం గ్రో అవుట్ ఫెసిలిటీ లో స్మార్ట్ గ్రీన్ ఆక్వా కల్చర్ ప్రారంభోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రులు మాట్లాడుతూ... స్మార్ట్‌గ్రీన్ ఆక్వా కల్చర్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో పసిఫిక్ మహాసముద్రంలో దొరికే ఉమేగా 3,6,7, ఔషధ గుణాలు కలిగిన చేపలు ఇక్కడ పెంచడం చాలా సంతోషంగా విషయం అన్నారు. ఇక్కడ ఎండ వేడిమీ ఎక్కువ ఉంటుందని చేపలు పెంచాలంటే చల్లని నీరు కావాలని, సైంటిఫిక్ పద్ధతిలో చేపలు పెంచడం ద్వారా యువతకు ఉపాధి మిగతా 2లో

# పెండింగ్‌లో ఉన్న పనులను త్వరగా పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి

రంగారెడ్డి, మేజర్ న్యూస్ (జనవరి5) : పెండింగ్‌లో ఉన్న పనులను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన సమన్వయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో రైతులకు యూరియా పంపిణీలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. యూరియా యాప్ లాంచ్ అయిన తర్వాత యాప్ నిర్వహణలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా మిగతా 2లో



సూర్య
www.suryaa.com
మంగళవారం
06 జనవరి 2026

## తాండూరు మున్సిపల్ పీఠంపై ప్రధాన పార్టీల్లో హేమాహేమీల

# తీవ్ర పోటీ

మొదటిపేజీ తరువాయి...

తాండూరు మేజర్ న్యూస్ (జనవరి 05): తెలంగాణ రాష్ట్రంలోనే ఒక ప్రత్యేకతను సంతరించుకొని ఉన్న వికారాబాద్ జిల్లా తాండూరు మున్సిపల్ లో ఎన్నికల వేడి ఇప్పుడే రంకెలు వేస్తోంది. మున్సిపల్ ఎన్నికలకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టగానే అన్ని రాజకీయ పార్టీల్లో ఎన్నికల వేడి మొదలయ్యింది.అధికార కాంగ్రెస్ పార్టీ తోపాటు బిఆర్ఎస్,బీజేపీ,ఇతర పార్టీ నేతలు హడావిడి చేస్తున్నారు.మున్సిపల్ అధికారులు ఓటర్ లిస్టు ప్రకటించడం,ప్రతి వార్డులో ఓటర్ల జాబితా తికమక కావడం, గ్రామీణ ప్రాంతాల ఓటర్లు ప్రతి వార్డులో అధికంగా చేరారు అంటూ పలువురు ఆందోళన చేయడం,తాజాగా సోమవారం నాడు మున్సిపల్ అధికారులు ముసాయిదా ఓటర్ల జాబితా పై నిర్వహించిన సమావేశంలో వందల కొద్ది బోగస్ ఓటర్లు ప్రతి వార్డులో చేరారు అంటూ అన్నీ పార్టీల నేతలు మండి పడ్డారు ఏది ఏమైనా తాండూరు మున్సిపల్ చెర్మన్ పీఠం పై అధికార కాంగ్రెస్ తో పాటు బీఆర్ఎస్ పార్టీ పెద్దలు గట్టి పట్టుదాలతో ఉన్నారు.తాండూరు మున్సిపల్ లో మొత్తం మూపై ఆరు వార్డులు ఉన్నాయి. గతంతో పోల్చుకుంటే తాజా పాలకవర్గం ఇదేళ్ల పాటు రచ్చరచ్చగా సాగింది.ఇప్పుడు మాత్రం అలాంటి పరిస్థితి రాకుండా చూడాలి అని పార్టీ పెద్దలు ఉన్న ఈ ఎన్నికల్లో ఆర్థిక బలం,అంగబలం ఉన్న వారు కావాలి. తాండూరు మున్సిపల్ పీఠం దాదాపుగా బీసీలకు రిజర్వేషన్ అవుతుంది అని ఐతే ఇందులో బీసీ మెన్-విమెన్ అనేది సిడిఎం కార్యాలయం నిర్వహించే లాటరీ పద్ధతిలో తేలనుంది.ప్రభుత్వం మున్సిపల్ ఎన్నికలకు శ్రీకారం చుట్టగానే వారం రోజుల నుంచి ప్రతి వార్డు నుండి కౌన్సిలర్ గా నేనంటే నేనే అంటూ వివిధ పార్టీలకు చెందిన నేతలు సోషల్ మీడియాలో హడావిడి చేస్తున్నారు.రిజర్వేషన్ లు డిక్లేర్ అయితే ఇందులోని కొందరు చిట్టిచిట్టి నేతలు ఎక్కడ ఉంటారో తెలియని పరిస్థితి ఉంది.ఏదేమైనా మున్సిపల్ చైర్ పర్సన్ పీఠం కోసం అధికార కాంగ్రెస్ పార్టీ నుంచి వికారాబాద్ జిల్లా లైబ్రరీ మాజీ చైర్మెన్ మురళీకృష్ణ గౌడ్, డీసీసీబీ మాజీ వైస్ చైర్మెన్ రవిగౌడ్,మాజీ మున్సిపల్ వైస్ చైర్మెన్ అబ్దుల్ రవూఫ్,మార్కెట్ కమిటీ ఛైర్మెన్ బాల్ రెడ్డి,మాజీ కౌన్సిలర్ నర్సింహులు,తదితరులు పోటీలో ఉన్నట్లు తెలుస్తుంది.బీఆర్ఎస్ పార్టీ నుంచి బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత సాయిపూర్ కు చెందిన పట్లోళ్ల నర్సింహులు,మరికొందరు పోటీలో ఉన్నారు.బీజేపీ పార్టీ నుంచి కొందరు పోటీలో ఉన్న ఎవరు అనేది సందిగ్ధంగా ఉంది.ఇందులో ఆర్థిక బలం,ప్రజా బలం ఉన్నవారినే రంగంలోకి దించే యోచనలో పార్టీ పెద్దలు ఉన్నారు.ముఖ్యంగా ఇటీవల జరిగిన పంచాయితీ ఎన్నికల్లో దాదాపుగా ఓటర్లు కొత్తవారిని కోరుకున్నారు. ఈ మున్సిపల్ ఎన్నికల్లో కూడా కొత్త వ్యక్తులను చైర్మెన్ గా కోరుకునే అవకాశం మెండుగా ఉందని చెప్పవచ్చు. అధికార పార్టీ నుంచి స్థానిక ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి బలమైన వ్యక్తులను రంగంలోకి దింపడానికి ఆచితూచి వ్యవహరిస్తూ ముందుకు సాగుతున్నారు.బిఆర్ఎస్ పార్టీ నుంచి సాయిపూర్ కు చెందిన పట్లోళ్ల నర్సింహులును రంగంలో దింపడానికి తాజా మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి యోచిస్తున్నారు. సోమవారం రాత్రి తాండూరులోని ఆయన మకాం వేసి పార్టీ నేతలతో రకరకాల సంప్రదింపులు చేసినట్లు తెలుస్తోంది.

## తెలంగాణలో స్మార్ట్ గ్రీన్ ఆక్వాకల్చర్ ఏర్పాటు అభినందనీయం



మొదటిపేజీ తరువాయి...

అవకాశాలు కలుగుతాయి అన్నారు. కేంద్ర ప్రభుత్వం 7500 వేల కోట్లతో స్మార్ట్ గ్రీన్ ఆక్వాకల్చర్ ఫామ్ , రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ ఏర్పాటుకు కృషి చేస్తుందన్నారు. దేశవ్యాప్తంగా 500 యూనిట్లతో ఏర్పాటు చేస్తామని తెలిపారు. దేశంలో ఉన్న ప్రతి ఒక రైతు ఈలాంటి స్మార్ట్ గ్రీన్ ఆక్వాకల్చర్ యూనిట్లను ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం ప్రోత్సాహం ఇస్తుందన్నారు. అత్యాధునిక కోల్డ్ వాటర్ రీసర్క్యులేటరీ ఆక్వా కల్చర్ ప్రైవేట్ సిస్టమ్ సౌకర్యాన్ని ప్రారంభించడానికి రావడం ఎంతో సంతోషం అన్నారు. స్మార్ట్ గ్రీన్ ఆక్వా కల్చర్ అనేది భారతదేశంలో అధునాతన భూ-ఆధారిత రీసర్క్యులేటరీ ఆక్వా కల్చర్ సిస్టమ్ సాంకేతికతను ప్రవేశపెట్టడం పై దృష్టి సారించిన మార్గదర్శక చొరవ తీసుకోవడానికి కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. మత్స్య పరిశ్రమల మౌలిక సదుపాయాలు ఆవిష్కరణలను బలోపేతం చేయడం కోసం కేంద్ర ప్రభుత్వం ప్రోత్సాహం ఇస్తుందన్నారు. ఎగుమతి-ఆధారిత, గుర్తించదగిన స్థిరమైన చేపల ఉత్పత్తిని మెరుగుపరచడం భవిష్యత్తులో రైతులను ప్రోత్సహిస్తామన్నారు.

**చేపల పెంపకంతో యువతకు ఉపాధి: మాజీమంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి.**

చేపల పెంపకం యువతకు ఉపాధి అవకాశాలు కలుగుతాయని మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమానికి హాజరై ఆమె మాట్లాడుతూ... ప్రతి రైతు చేపల పెంపకం ,కొత్త టెక్నాలజీ, సైన్స్ పద్ధతిలో కృషి చెయ్యాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రులు, సహాయ మంత్రులు రాజీవ్ రజన్ సింగ్, ఎస్పీ సింగ్, ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి, స్మార్ట్ గ్రీన్ ఆక్వా యి కల్చర్ ప్రైవేటు లిమిటెడ్ వ్యవస్థాపకులు పద్మశ్రీ డిక్కీ జాతీయ అధ్యక్షులు నర్రా రవికుమార్, మేనేజింగ్ డైరెక్టర్ ఆదిత్య రిత్విక్ నర్రా , వివిధ గ్రామాల సర్పంచ్లు, వివిధ పార్టీల రాజకీయ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెండింగ్‌లో ఉన్న పనులను త్వరగా పూర్తి చేయాలి

మొదటిపేజీ తరువాయి...

ముందుగానే ప్రతి హాబిటేషన్‌లో పంచాయతీ సెక్రటరీ,ఈపీవో, ఫీల్డ్ అసిస్టెంట్, ఏఈవోలకు యూరియా యాప్ నిర్వహణలో శిక్షన ఇవ్వాలన్నారు. పదో తరగతి, ఇంటర్ పరీక్షల్లో విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా వారికి ప్రణాళికను సిద్ధం చేసి దాని ప్రకారం ప్రత్యేకమైన తరగతులను నిర్వహంచాలని సూచించారు. వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారికి మరింత శిక్షన ఇవ్వాలని సూచించారు.




**విద్యార్థినీ శివాంసికకు కలెక్టర్ అభినందన**

అండర్ 15, అండర్ 19 మహిళా చెస్ ఛాంపియన్ షిప్ టోర్నమెంట్‌లో గెలుపొందిన అత్తాపూర్ జిల్లా పరిషత్ హైస్కూల్‌లో 10వ తరగతి చదువుతున్న విద్యార్థినీ జి. శివాంసికను కలెక్టర్ అభినందించారు.

**ప్రజావాణిలో 45 దరఖాస్తులు..**

ప్రజావాణిలో 45 దరఖాస్తులు వచ్చినట్లు కలెక్టర్ తెలిపారు. రెవెన్యూ శాఖకు సంబంధించి 19, ఇతర శాఖలకు సంబంధించి 26 దరఖాస్తులు వచ్చాయన్నారు. ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను పరిష్కరించాలని తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సూపరిండెంట్లు, తహసీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

## జీరామ్‌జీ పథకంపై దుష్ప్రచారం మానుకోవాలి

మొదటిపేజీ తరువాయి...

రచించిన రాజ్యాంగం వచ్చాక పనిహక్కు కల్పించారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉపాధిహామీ పథకంపై పలుమార్లు సవరించిందని ఈసందర్భంగా గుర్తు చేశారు. గతంలో ఉపాధిహామీ పథకం ఎవరికి ఉపయోగపడేది కాదని, మోడీ ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని సవరించి 8గంటల పని కల్పించి రూ.307 ఇస్తున్నారన్నారు. జీరామ్‌జీ పథకంపై కాంగ్రెస్ పార్టీ చేస్తున్న దుష్ప్రచారాలు నమ్మొద్దని సూచించారు. అందరికి ఉపయోగపడేవిధంగా ప్రధాని మోడీ జీరామ్‌జీ పథకం రూపొందించారన్నారు. ఉపాధిహామీ పథకం కింద ఎంపీ పరిధిలో రూ.11కోట్ల నిధులతో 200సీసీ రోడ్లు ఇవ్వడం జరిగిందన్నారు. గ్రామాల కు ఉపయోగపడే విధంగా ఉపాధిహామీ పథకం ఉండాలనే ఉద్దేశ్యంతో మోడీ పథకాన్ని సవరించడం జరిగిందన్నారు. గాంధీ పేరుతో ఎంతో నాశనం చేశారని, గాంధీ ఆశయాలను నెరవర్చేందుకు మోడీ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. గ్రామపంచాయతీలకు కేంద్రం నుంచి నేరుగా సర్పంచ్ ఖాతాల్లో జామ అయ్యే విధంగా మోడీ ప్రభుత్వం కృషి చేసిందన్నారు. గత ప్రభుత్వం సర్పంచులకు విలువ లేకుండా చేసిందన్నారు. గ్రామ సర్పంచులు నిర్ణయాలు తీసుకునే శక్తి ఉండాలని, మంచి పనులు చేస్తే ప్రతిపక్షాలు ప్రోత్సాహం అందించాలే కానీ దుష్ప్రచారం చేయొద్దని సూచించారు. దేశానికి నష్టం జరిగే విధంగా బీజేపీ పార్టీ ఎప్పుడు ఆలోచించదన్నారు. జీరామ్‌జీ పథకం సక్సెస్ అయితే గ్రామాల్లో కాంగ్రెస్ ఖతం అవుతుందనే అనుమానంతో దుష్ప్రచారం చేస్తుందని మండిపడ్డారు. కేంద్రం రాష్ట్రానికి గుడ్డు ఇచ్చిందని సీఎం చెప్పడం సిగ్గుచేటాన్నారు. ఇచ్చిన హామీలు నెరవేర్చలేక కేంద్రంపై విమర్శలు చేయడం సరికాదన్నారు. మోడీ ప్రభుత్వం ప్రతి రైతుకు ఏటా రూ.లక్ష3వేలు ఇస్తుందన్నారు. రూ.25వేల కోట్ల వరి ధాన్యం కోనుగోలు చేస్తుందన్నారు. రైతులను ఆదుకునే విధంగా మోడీ ప్రభుత్వం ముందుంటుందని తెలిపారు. ఈసమావేశంలో మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం, మున్సిపల్ అధ్యక్షులు అత్తెల్లి అనంత్‌రెడ్డి, సీనియర్ నాయకులు కుంచం శ్రీనివాస్, ఆంజనేయులుగౌడ్, జయశంకర్ గౌడ్, వెంకట్‌రెడ్డి, మాణిక్యరెడ్డి, శర్వలింగం, వెంకట్‌రా ంరెడ్డి, కృష్ణగౌడ్, ఆశోక్, పత్తి సత్తి సత్యనారాయణ, గాజులగూడెం శ్రీనివాస్‌రెడ్డి, కరుణకర్‌రెడ్డి, చందు, గణేష్, శ్రీకాంత్‌రెడ్డి, వెంకటేశ్, రవీందర్, త్రినేత్ర, రామకృష్ణ తదితరులు ఉన్నారు.

# ఒకే గ్రామం- నాలుగు వార్డులు ఎందుకు

## అసమంజస వార్డు విభజనకు స్వస్తి పలకాలి : నూతన్ కల్ ప్రజలు



మేడ్చల్, మేజర్ న్యూస్ (జనవరి 05)ః నూతనకల్ గ్రామంలో చేపట్టిన వార్డుల విభజనలో తీవ్ర అసమంజసం చోటుచేసుకుందని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో సుమారు 2000 మంది ఓటర్లు ఉండగా, నూతనకల్‌లోనే రెండు వార్డులు ఏర్పాటు చేసే పూర్తి అవకాశం ఉన్నప్పటికీ అధికారుల అనాలోచిత చర్యల వల్ల ఒకే గ్రామానికి చెందిన ఓట్లను వివిధ వార్డులకు చీల్చి కేటాయించడం సరికాదని వారు పేర్కొన్నారు. నూతనకల్ గ్రామ ఓట్లలో కొంత భాగాన్ని మైసిరెడ్డిపల్లి, కొనాయిపల్లి వార్డులకు, మరికొన్ని ఓట్లను లింగాపూర్, బర్మాజిగూడం వార్డులకు కలపడంతో పాటు, నూతనకల్ ఎస్సీ కాలనీని పూర్తిగా శ్రీరంగవరం వార్డులో విలీనం చేయడం వల్ల గ్రామస్తులు అయోమయానికి గురవుతున్నారని తెలిపారు. ఒకే గ్రామాన్ని నాలుగు వార్డులకు విభజించడం ప్రజల్లో గందరగోళాన్ని సృష్టిస్తోందని, ఇది ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని అభిప్రాయపడ్డారు. సరిపడా ఓట్లు ఉన్న నేపథ్యంలో ఓటర్ జాబితాలో తగిన మార్పులు చేసి నూతనకల్‌లోనే రెండు వార్డులు ఏర్పాటు చేయాలని గ్రామ ప్రజలందరి తరఫున ఎల్లంపేట మున్సిపల్ కమిషనర్ స్వామి నాయక్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సమస్యను సమగ్రంగా పరిశీలించి న్యాయసమ్మత పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటామని కమిషనర్ సానుకూలంగా స్పందించినట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డబిల్‌పూర్ మాజీ పిఏసీఎస్ చైర్మన్ సద్ది సురేష్ రెడ్డి, నూతనకల్ మాజీ సర్పంచ్ చిన్నోళ్ల కవిత జీవన్, మేడ్చల్ మండల మాజీ కోఆప్షన్ సభ్యులు యూనిస్ పాషా, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు చిన్నోళ్ల భాస్కర్, మాజీ వార్డు సభ్యులు తలారి భూషణం తదితరులు పాల్గొన్నారు.

### నూతన తాసిల్దార్‌కు శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ నాయకులు



శామీర్ పేట,మేజర్ న్యూస్ (జనవరి 05)ః మేడ్చల్ జిల్లా మూడు చింతలపల్లి మండల నూతల తాసిల్దారుగా బాధ్యతలు స్వీకరించిన మొహమ్మద్ గులాం ఇద్రిస్ ను సోమవారం మూడు చింతలపల్లి మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ నాయకులు కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మూడు చింతల పల్లి మండలం లో నెలకొన్న రెవెన్యూ సమస్యలను తాసిల్దార్ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై తాసిల్దార్ సానుకూలంగా స్పందిస్తూ సమస్యలను పరిశీలించి పరిష్కారం దిశగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కలిసిన వారిలో మాజీ సర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి అనీల్ రెడ్డి,లక్ష్మా పూర్ మాజీ ఎంపీటీసీ పారుపల్లి నాగరాజు, మురళి గౌడ్, శ్రావణ్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్
- నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన జిల్లా నాయకులు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 05)ః నూతన సంవత్సరం సందర్భంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లడమే కాంగ్రెస్ శ్రేణుల ప్రధాన బాధ్యత అని స్పష్టం చేశారు. ప్రభుత్వ పథకాల వల్ల ప్రజలకు కలిగే ప్రయోజనాలను విస్తృతంగా తెలియజేస్తూ, ప్రజల సమస్యల పరిష్కారంలో పార్టీ నాయకులు ముందుండాలని పిలుపునిచ్చారు. అలాగే, పార్టీని సంస్థాగతంగా మరింత బలోపేతం చేయడానికి సమన్వయంతో పని చేయాలని, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునేలా నిరంతరం ప్రజల మధ్య ఉండాలని నిర్ణయించారు. రానున్న రోజుల్లో పార్టీ కార్యక్రమాలను మరింత చురుకుగా నిర్వహిస్తూ ప్రజల పక్షాన పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. ఈ



భేటీలో ఉప్పల్ నియోజకవర్గం ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి, కూకట్‌పల్లి నియోజకవర్గం ఇంచార్జ్ బండి రమేష్ పాల్గొన్నారు. నూతన సంవత్సరంలో కాంగ్రెస్ పార్టీకి మరింత బలం చేకూరాలని, ప్రజల మద్దతుతో ముందుకు సాగాలని నేతలు ఆకాంక్షించారు.

### విపత్కాలంలో బాధిత కుటుంబానికి ఎస్‌వైఆర్ ఫౌండేషన్ భరోసా



ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 05)ః అకస్మాత్తు విషాదంతో ఆదరణ కోల్పోయిన నిరుపేద కుటుంబానికి ఎస్‌వైఆర్ ఫౌండేషన్ మానవతా సహాయాన్ని అందించింది. జీహెచ్‌ఎంసీ ఉప్పల్ జోన్, ఘట్‌కేసర్ సర్కిల్, పోచారం డివిజన్ పరిధిలోని పోచారం గ్రామానికి చెందిన టంగుటూరి రాణి ఇటీవల మృతి చెందగా ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి, బీఆర్ఎస్ యువ నాయకుడు సామల సందీప్ రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కుటుంబానికి ఆధారంగా ఉన్న వ్యక్తి దూరమైతే ఎదురయ్యే బాధను అర్థం చేసుకుని, అటువంటి వేళల్లో అందించే చిన్న సహాయం కూడా బాధిత కుటుంబానికి పెద్ద భరోసాగా మారుతుందని తెలిపారు. పేదలు, అవసరాల్లో ఉన్నవారికి ఎస్‌వైఆర్ ఫౌండేషన్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ఎస్‌వైఆర్ ఫౌండేషన్ సభ్యులు, టీమ్ ఎస్ఎస్ఆర్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### మోమిన్ పేట ఎంపీడీవో సృజన సాహిత్యను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించిన రాష్ట్ర సర్పంచుల సంఘం ప్రధాన కార్యదర్శి కీర్తి రామకృష్ణ



మోమిన్ పేట్ మేజర్ న్యూస్ (జనవరి 05)ః మోమిన్ పేట మండల పరిధిలోని కొలుకుందా గ్రామ నూతన సర్పంచిగా ఎన్నికై తెలంగాణ రాష్ట్ర సర్పంచ్ల సంఘం ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన కరణం కీర్తి రామకృష్ణ సోమవారము మండల కేంద్రంలో రైతు వేదికలో సర్పంచ్ ఉప సర్పంచ్ కార్యక్రమంలో పాల్గొని సృజన సాహిత్యం సన్మానించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ... తెలంగాణ రాష్టంలోసర్పంచుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ఎంపీడీవో సృజన సాహిత్య,కరణం కీర్తి రామకృష్ణను అభినందించారు. మారుమూల గ్రామం నుండి సర్పంచిగా ఎన్నికై రాష్ట్రస్థాయిలో సర్పంచుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికకావడం సంతోషించదగ్గ విషయమన్నారు. గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరిచి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి సదానందం ట్రైన్ కలెక్టర్ పూజ ఆ గ్రామ ఉపసర్పంచ్ మహేందర్ రెడ్డి, కార్యదర్శి జనార్ధన్ తదితరులు ఉన్నారు.

## సర్పంచులను సన్మానించిన బాల్య మిత్రులు



కుల్కచర్ల, మేజర్ న్యూస్ (జనవరి 05)ః కుల్కచర్ల మండల పరిధిలోని ముజాహిద్ పూర్ సర్పంచుగా పోటీ చేసి గెలుపొందిన చంద్రభూపాల్ రావు, రాంరెడ్డి పల్లి గ్రామపంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ గా పోటీ చేసి విజయం సాధించిన నర్సింహులు యాదవ్, ఉప సర్పంచ్ లక్ష్మయ్యను సోమవారం బాల్యమిత్రులు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నతమైన పదవులు పొందాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బాల్యమిత్రులు జిల్లాల చంద్రయ్య, ఆర్. వెంకట్, నరేష్, కాకి కృష్ణ, జాఫర్, పి.వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛందంగా మంచినీటి సరఫరా

★ ఐపీడబ్ల్యూఎస్ కాలనీ నీటి సమస్యను పరిష్కరించిన ముప్పు శ్రీనివాస్ రెడ్డి



కీసర, మేజర్ న్యూస్ (జనవరి 05)ః మంచి నీటి సరఫరాలో అంతరాయంను పూడ్చేందుకు ముందుకువచ్చాడు నాగారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్ రెడ్డి. నాగారం డివిజన్ పరిధిలోని ఐపీడబ్ల్యూఎస్ కాలనీలో రెండు బోర్లు పాడై కాలనీలో నీటి సమస్య ఏర్పడింది. కాలనీవాసుల సమస్యను స్థానికుల నుండి తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాగారం డివిజన్ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి పరిష్కారానికై ముందుకువచ్చాడు. ఘట్కేసర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ వాణిరెడ్డి తో సమస్యపై చర్చించాడు. బోర్ల మరమతులకై సమయం పడుతుండటంతో తానే స్వచ్ఛందంగా ముందుకువచ్చి కానీవాసులు అవసరమైన మంచినీటి ట్యాంకర్లను పంపించారు. నాగారం డివిజన్ వాసులకు ఎల్లపుడు అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు.

## ఓటరు జాబితాపై రాజకీయ నేతలతో సమావేశం




కొడంగల్, మేజర్ న్యూస్ (జనవరి 5): మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా ఓటరు జాబితాపై సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ బల్‌రాంనాయక్ రాజకీయ పార్టీల నేతలతో సమావేశం నిర్వహించారు. ఇటీవల కొడంగల్ మున్సిపల్ పరిధిలో వార్డుల వారీగా ప్రచురించిన ముసాయిదా ఓటర్ల జాబితాపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డుల వారీగా ఓటర్ల వివరాలు తప్పుగా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. సమావేశంలో రాజకీయ పార్టీల నాయకులు ఎస్.బీ.గుల్షన్, రమేశ్‌బాబు, ఎండీ.ముస్తాక్, మోహన్‌రావు, శ్యామ్‌సుందర్, అర్షద్ అలీ ఖాద్రి తదితరులు పాల్గొన్నారు.

సూర్య
4
మంగళవారం
6 జనవరి 2026

# విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయులను నియమించాలి

★ సర్పంచ్ పాతులోత్ శ్రీనివాస్ ★ ఎంఈవో రాందాస్‌కు బండలేమూర్ గ్రామస్థుల వినతి



మంచాల, మేజర్ న్యూస్ (జనవరి 05) : మండలంలోని బండలేమూర్ ప్రాథమికోన్నత పాఠశాలకు విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయులను నియమించాలని సర్పంచ్ పాతులోత్ శ్రీనివాస్ సోమవారం గ్రామస్థులతో కలిసి ఎంఈవో రాందాస్‌ను కోరారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామంలో ఏడు తరగతులకు గానూ ఇద్దరే ఉపాధ్యాయులు ఉన్నారని, దీంతో విద్యార్థులకు విద్యాబోధనకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు జర్పుల కిషన్, గ్రామస్థులు జాపాల సుదర్శన్, ఆకారం కృష్ణ, ఆంబోత్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ అభివృద్ధికి సొంత డబ్బులు ఖర్చు చేస్తా

▶▶ మాజీ జడ్పీటీసీ సభ్యులు మర్పల్లి మాలతికృష్ణారెడ్డి ▶▶ మల్కాపూర్ వార్డులో సొంత నిధులతో బోరు వేయించిన మాజీ జడ్పీటీసీ





చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 5) ః చేవెళ్ల మున్సిపల్ పరిధిని అభివృద్ధి చేసేందుకు సొంత డబ్బులు ఖర్చు చేసేందుకు సిద్ధంగా ఉన్నానని మాజీ జడ్పీటీసీ సభ్యులు మర్పల్లి మాలతికృష్ణారెడ్డి అన్నారు. మున్సిపల్ పరిధిలోని మల్కాపూర్ వార్డులో నీటి సమస్యను తీర్చేందుకు మాజీ జడ్పీటీసీ సభ్యులు మర్పల్లి మాలతికృష్ణారెడ్డి సొంత డబ్బులతో బోరు వేయించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ....మున్సిపల్ పరిధిలో ఏ సమస్య ఉన్న పరిష్కారిస్తానని హామీ ఇచ్చారు. నూతనంగా వేయించిన బోరుకు మోటర్ ఇప్పిస్తానని మల్కాపూర్ మాజీ ఎంపీటీసీ బక్కరెడ్డి రవీందర్‌రెడ్డి హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు బ్యాగరి వెంకటేష్, నాయకులు నరేందర్‌గౌడ్, పొట్ట దయాకర్, బాలు, నాని, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

సన్నిదానంకు రూ.51వేలు విరాళం

చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని ఊరెళ్ల వార్డులో జరిగిన అయ్యప్ప మహాపడిపూజ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ మర్పల్లి మాలతికృష్ణారెడ్డి హాజరై సన్నిదానం అభివృద్ధికి రూ.51వేలు విరాళం అందజేశారు. అనంతరం పడి వేలంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కుంచం శివకుమార్ రూ.10వేలకు దక్కించుకుని పడి కాల్చారు. ఈకార్యక్రమంలో బీజేపీ మున్సిపల్ అధ్యక్షులు అత్తెల్లి అనంత్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కర్నె శివప్రసాద్, నాయకులు కుంచం శివకుమార్, నాయకులు ఊరెళ్ల వార్డు ప్రజలు, స్వాములు పాల్గొన్నారు.

# కలిసి కట్టుగా గ్రామ అభివృద్ధికి పాటు పడదాం...

▶▶ సర్పంచ్ వాకిటి నవకిరణినర్సింహా..

▶▶ ఎలికట్ట గ్రామ పంచాయతీ మొదటి గ్రామ సభ

▶▶ కాలుష్య కారక పరిశ్రమల గూర్చి సభ దృష్టికి తీసుకొచ్చిన సభ్యులు



ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్( జనవరి 05 ):
కలిసికట్టుగా గ్రామాన్ని అభివృద్ధి చేసుకుందాం అని ఎలికట్ట గ్రామ సర్పంచ్ వాకిటి నవకిరణినర్సింహ అన్నారు. సోమవారం మండల పరిధిలోని ఎలికట్ట గ్రామ పంచాయతీ మొదటి గ్రామ సభను సర్పంచ్ నిర్వహించారు. ఈ సంధర్భంగా గ్రామ అభివృద్ధి అంశాలతో పాటు గ్రామ పంచాయతీ పరిధిలో గల కాలుష్యకారక పరిశ్రమల గురించి గ్రామ కమిటీ సభ్యులు సభ దృష్టికి తీసుకొచ్చారు. ఆయా పరిశ్రమల కారణంగా గ్రామంలో కాలుష్యం పెరుగుతుందని, భవిష్యత్తు ప్రమాదకరంగా మారనుందని తెలిపగా సర్పంచ్ నవకిరణి స్పందిస్తూ త్వరలోనే ఆయా పరిశ్రమలను గుర్తించి నోటీసులు ఇద్దాం అని, పరిశ్రమల నుంచి వెలువడే కాలుష్య నివారణకు పకడ్బందిగా చర్యలు తీసుకుందా అని తెలిపారు. అదేవిధంగా పంచాయతీని అన్ని వార్డులో మౌళిక వసతులతో పాటు అభివృద్ధి కార్యక్రమాల వివరాలను నిధుల అంచనాలను సభలో సుధీర్ఘంగా చర్చించారు. అందరి సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకందామని పిలుపునిచ్చారు. అనంతరం గ్రామ మాజీ ఎంపీటీసీ కావలి శ్రీశైలం నూతన గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులను సర్పంచ్, ఉప సర్పంచ్‌లను శాలువపూలమాలతో సత్కరించారు. ఈకార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ అభినవ్, వార్డు సభ్యులు సురేష్, శ్రీను, రాము, కళమ్మ, ప్రమీళ, శ్రీశైలం, గ్రామ పంచాయతీ కార్యదర్శి తేజస్వీని, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఆమనగల్లు ఏసిపి కార్యాలయాన్ని మహేశ్వరం డిసిపి పరిధిలో ఉంచాలి

★మాడ్గుల తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేసిన బిజెపి మండల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, నేతలు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 05):రాచకొండ పోలీస్‌కమీషనరేట్ పరిధిలో ఉన్న మాడ్గుల మండలాన్ని ఆమనగల్లు ఏసిపి కార్యాలయంలోకి చేర్చాలన్న రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం సంతోషకరమే అయినప్పటికి ఆమనగల్లు ఏసిపి కార్యాలయాన్ని షాద్‌నగర్ డిసిపి పరిధిలో చేర్చాలన్న నిర్ణయాన్ని ప్రభుత్వం పునఃపరిశీలించాలని మాడ్గుల మండల అధ్యక్షులు పెద్దయ్యయాదవ్, ఉపాధ్యక్షులు కడారి జంగయ్యయాదవ్‌లు విన్నపించారు. రంగారెడ్డి జిల్లాలో విలీనమైన కల్వకుర్తి నియోజకవర్గంలోని మండలాలతో పాటు మాడ్గుల మండలంతో నూతనంగా ఏర్పాటుచేసే ఆమనగల్లు ఏసిపి కార్యాలయాన్ని షాద్‌నగర్ డిసిపి పరిధిలో చేర్చడం వల్ల ముఖ్యంగా మాడ్గుల మండల ప్రజలు సుమారు 100 కిలోమీటర్ల దూరభారంతో పాటు అనేక వ్యయప్రయాసలకు గురికావాల్సి వస్తుందని వారు వివరించారు. ఈ మేరకు మండల ప్రజల ఇబ్బందులు గుర్తించి నూతనంగా ఏర్పాటుచేసే ఆమనగల్లు ఏసిపి కార్యాలయాన్ని మహేశ్వరం డిసిపి పరిధిలోకి చేర్చేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని విన్నపిస్తూ సోమవారం మాడ్గుల తహసీల్దార్ వినయ్‌సాగర్‌కు బిజెపి, బిజెపి మోర్చాల నాయకులతో కలిసి వారు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పెద్దయ్యయాదవ్;కడారి జంగయ్యయాదవ్‌లు మాట్లాడుతూ ఆమనగల్లు ఏసిపి కార్యాలయాన్ని మహేశ్వరం డిసిపి పరిధిలోకి చేర్చేలా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి, సంబంధితశాఖ ఉన్నతాధికారులు చర్యలు చేపట్టాలని కోరారు. వినతిపత్రం అందజేసినవారిలో బిజెపి మండల అధ్యక్ష, ఉపాధ్యక్షులు పెద్దయ్యయాదవ్, జంగయ్యయాదవ్‌లతో పాటు వార్డుసభ్యులు ఎమ్మె శివలీలశేఖర్, బిజెపి, బిజెపి మోర్చాల నాయకులు శ్రీనివాస్‌గౌడ్, రెడ్డమోని జంగయ్యయాదవ్, గజ్జ నిరంజన్‌గౌడ్, ఏదుల వెంకటయ్య, మాదాసు వెంకటయ్యగౌడ్, దామర్ల అశోక్‌ప్రజాపతి, ఇర్వింటి భూపేష్‌చారి, ఎమ్మె కృష్ణ, కాగల విష్ణుయాదవ్, కృష్ణ, ఇర్వింటి శివ చారి తదితరులున్నారు.

# విడతల వారిగా గ్రామ అభివృద్ధి

- సర్పంచ్ బొక్క సువర్ణ అంజిరెడ్డి - ఎంపీ నిధులతో అండర్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన



కందుకూరు, మేజర్ న్యూస్ (జనవరి 05): గ్రామంలో పెండింగ్ లో ఉన్న పనులను విడతల వారీగా అభివృద్ధి చేస్తామని సర్పంచ్ బొక్క సువర్ణ అంజిరెడ్డి తెలిపారు. కందుకూరు మండలంలోని కొత్తగూడకు చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి నిధుల నుండి పది లక్షల రూపాయలు మంజూరు చేశారు. సోమవారం ఇట్టి నిధులతో గ్రామపంచాయతీలోని బొక్క రంగారెడ్డి ఇంటి నుండి ఎలిమినేటి కృష్ణ గౌడ్ ఇంటి వరకు అండర్ డ్రైనేజీ పనులకు సర్పంచ్ సువర్ణ అంజిరెడ్డి ఆధ్వర్యంలో నూతన పాలకవర్గం తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ ప్రజల సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరుస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సాధ మల్లారెడ్డి, ఉపసర్పంచ్ ముచ్చర్ల రవీందర్, వార్డు సభ్యులు బాలేష్ ముదిరాజ్, బొక్క మమతా శ్రీకాంత్ రెడ్డి, మెరుగు బాలకృష్ణమ్మ యాదయ్య, రాయి చెట్టు పూజ పరమేష్, తల్లోజు వెంకటాచారి, మాజీ వార్డ్ సభ్యులు బొక్క హనుమంత్ రెడ్డి, మరి శేఖర్ రెడ్డి, సామ అరవింద్ రెడ్డి, నాయకులు పెద్దలు బొక్క బసవ రెడ్డి, ఎలిమినేట్ కృష్ణ గౌడ్, బొక్క సురేందర్ రెడ్డి, పరుశురాం రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, మక్తాల జగదీశ్వర్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు ఎలిమినేటి వినోద్ గౌడ్, మ్రర్రి సుఖేందర్ రెడ్డి, ముద్దం మల్లారెడ్డి, వెంకటేష్ గౌడ్, మెరుగు సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# పాలమూరు ఎంపి నిధులతో ఎదిర జాకరం గ్రామాలకు హైమాక్స్ లైట్స్ మంజూరు



జిల్లేడు– చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( జనవరి:5): మండల పరిధిలోని ఎదిర , జకార ము గ్రామాలకు పాలమూరు ఎం పి, డీ. కె అరుణ మ్మ తన ఎం పి నిధులతో హైమాక్స్ లైట్లు మంజూరీ చేసిందని మండల బి జే పి పార్టీ అధ్యక్షుడు రాజు తెలిపారు. రాజు మాట్లాడుతూ ఎం పి అరుణ మ్మ ను మండలంలో నీ రెండు గ్రామాలకు హేమాక్స్ లైట్లను మంజూరీ చేసి నట్టు ఆయన తెలిపారు. త్వరలోనే మండల పరిధిలోని అన్ని గ్రామాల లో హై మాక్స్ లైట్లు మంజూరీ చేయాలని ఎం పి నీ కోరినట్టు అమే తెలిపినట్టు రాజు తెలిపారు. హైమాక్ష్ లైట్లు మంజూరీ చేసిందని. ఆయన తెలిపారు. జిల్లేడు చౌదరి గూడెం మండల ప్రజల తరుపున పార్టీ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# శివమాలధారణ చేసిన స్వాములు



కందుకూరు, మేజర్ న్యూస్ (జనవరి 05):కందుకూరు మండలం గుమ్మడవెల్లి, బేగంపేట్ గ్రామాలకు చెందిన స్వాములు పల్స దర్శన్ గౌడ్ గురు స్వామి ఆధ్వర్యంలో సోమవారం శివుని స్మరించుకుంటూ మాలధారణ తీసుకున్నారు. మాలలు తీసుకున్న స్వాములు అల్వాల శ్రీశైలం గౌడ్ గురుస్వామి, ఆనెమోని శేఖర్ ముదిరాజ్ గురుస్వామి, అరిగే సురేష్ ముదిరాజ్ గురుస్వామి, పుల గాజుల లింగం ముదిరాజ్ గురుస్వామి, కటికల గణేష్ ముదిరాజ్ గురుస్వామి, పల్లె అజయ్ కుమార్ ముదిరాజ్ గురుస్వామి, తొంట రామ్మోహన్ కురుమ గురుస్వామి, వరికుప్పల రాజు కన్నె స్వామి తొంట జగదీష్ కురుమ కన్నయ్య స్వామి, ఏకుల వేణుకుమార్ కన్నయ్య కురుమ కన్నె స్వామి, గౌని నవీన్ గౌడ్ కన్నయ్య స్వామి, పూజా కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

# అక్రమ గోదాంపై తక్షణ చర్యలు తీసుకోవాలి : మల్లెల వెంకటేష్

★ ప్రజావాణిలో డిప్యూటీ కమిషనర్‌కు ఫిర్యాదు



మేడ్చల్, మేజర్ న్యూస్ (జనవరి 05)ః పూడూరు కిష్టాపూర్ డివిజన్ పరిధిలోని గోసాయిగూడ గ్రామంలో సర్వే నంబర్ 20లో అక్రమంగా నిర్మించిన గోదాంపై తక్షణమే చర్యలు తీసుకోవాలని పూడూరు గ్రామానికి చెందిన మల్లెల వెంకటేష్ జిహెచ్ఎంసీ అధికారులను కోరారు. ఈ మేరకు సోమవారం జిహెచ్ఎంసీ మేడ్చల్ సర్కిల్ కేంద్రంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో గ్రామస్తులతో కలిసి డిప్యూటీ కమిషనర్ ఎన్. సుధాంష్కు వినతిపత్రం సమర్పించారు. ఫిర్యాదులో పేర్కొన్న వివరాల ప్రకారం, వ్యవసాయ భూమిలో ఎలాంటి ల్యాండ్ కన్వర్షన్ లేకుండా గోదాం నిర్మించి, వ్యాపార లైసెన్స్ లేకుండానే ముడి రసాయనాలను డంపు చేసి, వాటిని రసాయన డ్రమ్ములుగా మార్చే వ్యాపారం కొనసాగుతున్నట్లు ఆరోపించారు. ఈ అక్రమ కార్యకలాపాల వల్ల ప్రభుత్వ ఆదాయానికి నష్టం వాటిల్లే అవకాశం ఉందని తెలిపారు. గోదాంలో నిల్వ చేస్తున్న రసాయనాల కారణంగా తీవ్ర దుర్వాసన వెదజల్లుతూ, పరిసర ప్రాంతాల గాలి కాలుష్యం అవుతుందని పేర్కొన్నారు. అనుకోకుండా పేలుడు సంభవిస్తే ఎదుర్కొనేందుకు తగిన భద్రతా చర్యలు లేవని, నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణం చేపట్టడంతో పాటు పర్యావరణ నిబంధనలను ఉల్లంఘిస్తున్నారని ఫిర్యాదులో వివరించారు. ఈ గోదాంకు వెళ్లేందుకు సరైన రహదారి లేకపోయినా, మండల సర్వేయర్ నుంచి చట్ట విరుద్ధంగా స్థల స్కెచ్ పొందినట్లు ఆరోపించారు. సర్వేయర్ ఇచ్చిన స్కెచ్‌లో 15 అడుగుల స్థలం మాత్రమే చూపించినప్పటికీ, వాణిజ్య గోదాం నిర్మాణానికి కనీసం 40 అడుగుల వెడల్పు గల రహదారి ఉండాలనే నిబంధన ఉందని గుర్తు చేశారు. ఈ అంశంపై గతంలో మున్సిపల్ అధికారులకు, జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినా ఫలితం లేకపోయిందని వాపోయారు. ఇప్పటికే ఈ వ్యవహారంపై హైకోర్టును ఆశ్రయించగా, మధ్యంతర ఉత్తర్వులు కూడా జారీ అయ్యాయని తెలిపారు. కావున అక్రమ గోదాం నిర్మాణంపై సమగ్ర విచారణ జరిపి, చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని మల్లెల వెంకటేష్ డిప్యూటీ కమిషనర్‌ను కోరారు. ఈ ఫిర్యాదులో వి.రంగయ్య, వి.శ్రీధర్, జీ.సత్యానారాయణ రెడ్డి, మల్లెల శ్రీశైలం, నిమ్మల కృష్ణ యాదవ్, యాటవెల్లి రాజశేఖర్ రెడ్డి, జీ.అనంత్ రెడ్డి, కుమార్ యాదవ్, నాగేశ్వర్ రావు, మల్లెల రమేష్ తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

# తాండూరు మున్సిపల్‌లో రచ్చ రచ్చగా సాగిన అఖిల పక్ష పార్టీల సమావేశం

▶▶ హద్దులు దాటిన ఓటర్ల నమోదు పై ఆగ్రహం

▶▶ అధికారులపై మండి పడ్డ వివిధ పార్టీ ల నేతలు

తాండూరు మేజర్ న్యూస్ (జనవరి 05)ః తాండూరు మున్సిపల్ కార్యాలయంలో సోమవారం నాడు ఏర్పాటు చేసిన అఖిల పక్ష పార్టీ ల నేతల సమావేశం రచ్చ రచ్చగా సాగింది. మున్సిపల్ ముసైదా ఓటర్ల జాబితా పై జరిగిన సమావేశం గందరగోళంగా సాగింది. మున్సిపల్ ఓటర్ల అభ్యఅంతరం పై ఈ సమావేశం నిర్వహించారు ఇందులో ఇందులో వివిధ పార్టీ లకు చెందిన నేతలు పాల్గొన్నారు. మున్సిపల్ అధికారులు చేపట్టిన ఓటర్ల జాబితా రూపాకల్పనపై పలువురు తీవ్ర అభ్యన్తరలు చెప్పారు. ఒక్క వార్డులో ఉన్న ఓటర్లను ఇతర వార్డుల్లో చేర్చడం, ఒక్కే వార్డులో మూడు వార్డులకు చెందిన ఓటర్లను చేర్చడం, గ్రామీణ ప్రాంతాలకు చెందిన ఓటర్ల ను మున్సిపల్ లో చేర్చడం జరిగింది అని పేర్కొన్నారు వివిధ పార్టీ ల నేతలు పేర్కొన్న మేరకు సమస్య పరిస్కారం కోసంఅన్నీ చర్యలు తీసుకుంటాం అని మున్సిపల్ కమిషనర్ యాదగిరి పేర్కొన్నారు. ఈ నెల 8వ తేదీ వరకు అభ్యన్తరలకు గడువు ఉంది అని అన్నారు అన్నీ సమస్య లు పరిస్కారం చేసిన తర్వాత తుది జాబితా ను ప్రకటిస్తాం అని కమిషనర్ యాదగిరి పేర్కొన్నారు.



# ప్రజావాణి దరఖాస్తులకు సత్వర పరిష్కారం

▶▶ జాప్యానికి తావు లేకుండా చర్యలు చేపట్టాలి ▶▶ అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 05)ః మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు వెంటనే పంపించి, ఎలాంటి జాప్యం లేకుండా సత్వరమే పరిశీలించి పరిష్కరించాలని మేడ్చల్ మల్కాజిగిరి అదనపు జిల్లా కలెక్టరు విజయేందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీదారుల నుంచి డిఆర్ఓ హరిప్రియతో కలిసి అదనపు కలెక్టర్లు మొత్తం 109 దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టరు మాట్లాడుతూ... ఎంతో వ్యయం, ప్రయాసలు పడి తమ సమస్యలు పరిష్కారమవుతాయనే నమ్మకంతో ప్రజలు మన వద్దకు వస్తారని, వారి నమ్మకాన్ని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత అధికారులందరిపైన ఉందని స్పష్టం చేశారు. ప్రజావాణిలో వచ్చిన ప్రతి దరఖాస్తును వెంటనే పరిశీలించి నిర్ణయం తీసుకోవాలని, ఎలాంటి ఆలస్యం జరగకుండా చూడాలని సూచించారు. అదేవిధంగా తిరస్కరించాల్సిన దరఖాస్తుల విషయంలో తిరస్కరణకు గల కారణాలను తప్పనిసరిగా స్పష్టంగా, వివరంగా అర్జీదారులకు తెలియజేయాలని ఆదేశించారు. స్వీకరించిన దరఖాస్తులపై తీసుకున్న చర్యల వివరాలను ఆన్‌లైన్‌లో వెంట వెంటనే నమోదు చేయాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# మొక్కల సంరక్షణకు ప్రతి ఒక్కరు బాధ్యత వహించాలి

★ ముజాహిద్ పూర్ సర్పంచ్ చంద్రభూపాల్ రావు



కుల్కచర్ల, మేజర్ న్యూస్ (జనవరి 05)ః మొక్కల సంరక్షణకు ప్రతి ఒక్కరు బాధ్యత వహించాలని ముజాహిద్ పూర్ సర్పంచ్ చంద్రభూపాల్ రావు అన్నారు. సోమవారం మండల పరిధిలోని ముజాహిద్ పూర్ లో ఉపాధి హామీ పనుల్లో భాగంగా మొక్కల పెంపకం, మట్టి ప్యాకెట్ల గురించి ఉపాధి హామీ కూలీలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరు మొక్కల పెరుగుదల గురించి అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సంతోష్ కుమార్, ఫీల్డ్ ఆఫీసర్ మల్లికార్జున్, ఫీల్డ్ అసిస్టెంట్ అనంతయ్య, గ్రామ వార్డు సభ్యులు బోయిని కృష్ణయ్య, భీమ్ భాస్కర్, గ్రామ నాయకులు ఆర్ వెంకట్, జిల్లెల్ల చంద్రయ్య, సోమలింగం, ఉప్పరి చెన్నయ్య, ఉపాధి హామీ కూలీలు తదితరులు ఉన్నారు.

# శాస్త్రీయ దృక్పథమే సమాజ పురోగతికి మార్గదర్శకం

▶▶ విద్యార్థుల్లో తర్కబద్ధమైన ఆలోచన పెరగాలి

▶▶ మేడ్చల్ జిల్లా కలెక్టర్ మను చౌదరి

▶▶ జన విజ్ఞాన వేదిక సైన్స్ క్యాలెండర్ ఆవిష్కరణ



మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (జనవరి 05)ః విద్యార్థుల్లో శా య దృక్పథం, తర్కబద్ధమైన ఆలోచన విధానం పెంపొందించడంలో జన విజ్ఞాన వేదిక లాంటి సంస్థల పాత్ర అత్యంత కీలకమని మేడ్చల్?మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి అన్నారు. మేడ్చల్ కలెక్టరేట్‌లో సోమవారం జిల్లా జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో రూపొందించిన సైన్స్ క్యాలెండర్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మను చౌదరి మాట్లాడుతూ,.. శాస్త్రీయ దృక్పథం లేని సమాజం ముందుకు సాగదని స్పష్టం చేశారు. అంధ విశ్వాసాలు, మూఢనమ్మకాలు తొలగించాలంటే విజ్ఞానంపై అవగాహన పెరగాలని పేర్కొన్నారు. విజ్ఞానం పుస్తకాలకే పరిమితం కాకుండా ప్రజల రోజువారీ జీవితంలో భాగం కావాలని, ముఖ్యంగా విద్యార్థుల్లో ప్రశ్నించే తత్వం, తర్కబద్ధమైన ఆలోచన పెరిగితేనే సమాజంలో సానుకూల మార్పు సాధ్యమవుతుందని తెలిపారు. సైన్స్ క్యాలెండర్‌లోని అంశాలు చిన్నారుల నుంచి పెద్దల వరకు అందరికీ విజ్ఞాన సందేశం ఇచ్చేలా ఉన్నాయని, ఇలాంటి ప్రయత్నాలు సమాజాన్ని చైతన్యవంతం చేస్తాయని కలెక్టర్ అభిప్రాయపడ్డారు. ప్రజల్లో శా య చైతన్యం కోసం జన విజ్ఞాన వేదిక చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయమని ప్రశంసించారు. అనంతరం జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ, ప్రజల్లో శా య దృక్పథాన్ని పెంపొందించడమే సంస్థ ప్రధాన లక్ష్యమని తెలిపారు. అంధ విశ్వాసాలు, మూఢనమ్మకాలపై పోరాటానికి విజ్ఞానమే ఆయుధమని పేర్కొన్నారు. సైన్స్ క్యాలెండర్‌ను కేవలం తేదీల కోసం కాకుండా, ప్రతి రోజు ఒక విజ్ఞాన ఆలోచన, ఒక తర్కబద్ధమైన సందేశం ప్రజలకు చేరాలనే ఉద్దేశంతో రూపొందించామని వివరించారు. ప్రశ్నించని సమాజం ముందుకు సాగదని, అందుకే విద్యార్థులు, యువతను కేంద్రంగా చేసుకొని కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక చెకుముకి ఎడిటర్ ఆనంద్ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.శ్రీనివాస్, మేడ్చల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు తోట శ్రీనివాస్, ఎస్.కె.బురాన్, సీనియర్ నాయకులు మల్లయ్య చారి, శంకర్, సిహెచ్.ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా వైద్యాధికారినీ కలిసిన 108 నూతన ప్రోగ్రామ్ మేనేజర్ శ్రీకాంత్ జిల్లా కో-ఆర్డినేటర్ తిరుపతి



మెడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 05)ః మేడ్చల్ జిల్లా నూతన 108 ప్రోగ్రాం మేనేజర్ తోకల శ్రీకాంత్, జిల్లా కో-ఆర్డినేటర్ తిరుపతిలు జిల్లా వైద్యాధికారి డాక్టర్, ఉమాగౌరిని కలెక్టర్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. మూడు నెలలకు సంబంధించి 108-102 అంబులెన్స్ ల ద్వారా ప్రజలకు అందుతున్న సేవలకు సంబంధించిన డాటా ను డి.ఏం.- ఎచ్.ఓ డాక్టర్ ఉమాగౌరి గౌరీకి అందజేశారు. 108,102 సేవలపై డిఎంహెచ్ ఓ సంతృప్తి వ్యక్తం చేశారు. డెలివరీ మహిళలు 102 అమ్మ ఒడి సేవలను సద్వినియోగం చేసుకునేల చూడాలని సూచించారు.

# గ్రామాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి : సర్పంచ్ అనిల్ కుమార్



మేజర్ న్యూస్ (జనవరి 05)ః గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే తమ ధ్యేయంగా ముందుకు సాగడం జరుగుతుందని స్థానిక సర్పంచ్ అనిల్ కుమార్ అన్నారు. నూతనంగా ఎంపికైన సందర్భంగా మొదటిసారిగా ఎన్నారం గ్రామంలో వార్డు మెంబర్లతో గ్రామసభ నిర్వహించడం జరిగిందన్నారూ. గ్రామ సభలో ప్రత్యేకంగా గ్రామంలో ఉన్నటువంటి సమస్యలను పరిశీలించి ప్రతి సమస్యను పరిష్కరిస్తూ అభివృద్ధికి బాటలు వేస్తామన్నారు. గ్రామసభలో కొత్త కాలనీలో నీటి సమస్య తీవ్రంగా ఉందని గ్రామస్తులు తెలపడంతో వెంటనే సర్పంచ్ బోర్ వేలను వేయించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ముస్కుల వీరేందర్ రెడ్డి, వార్డ్ మెంబర్లు, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## మాజీ జడ్‌పిటిసి సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకుడు

కడ్తాల్, మేజర్‌న్యూస్ (జనవరి 05): కడ్తాల్ మండలం గడ్డమీదితాండకు చెందిన కాంగ్రెస్ నాయకులు రవినాయక్ సోమవారం స్థానిక సర్పంచ్ చిట్టిరమేష్ ఆధ్వర్యంలో కడ్తాల్ మాజీ జడ్‌పిటిసి, ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్పుల దశరథ్‌నాయక్ సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరారు. ఈమేరకు బిఆర్ ఎస్‌లో చేరిన రవినాయక్‌కు గులాభి కాండువా కప్పి మాజీ జడ్‌పిటిసి దశరథ్‌నాయక్ సాధరంగా బిఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా రవినాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలతో ప్రజలను మోసం చేస్తున్నదని, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నిరుపేద గిరిజనుల అభ్యున్నతికి అనేక సంక్షేమపథకాలను ప్రవేశపెట్టారని గుర్తుచేశారు. కడ్తాల్ మండలంలో బిఆర్ఎస్ నేతగా మాజీ జడ్‌పిటిసి దశరథ్‌నాయక్ పేదల అభ్యున్నతికి చేస్తున్న సేవా కార్యక్రమాలకు ఆకర్షితుడనై కాంగ్రెస్‌ను వీడి బిఆర్ఎస్‌లో చేరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు సేవ్య నాయక్, శ్రీను నాయక్, మాజీ ఉపసర్పంచ్ రమణ నాయక్, వార్డు సభ్యులు, స్థానిక నాయకులు దేవుల నాయక్, లక్ష్మణ్‌నాయక్, సోమ్లా నాయక్, సరియా నాయక్, భీమన్ నాయక్, బన్సీనాయక్, మోహన్ నాయక్, రవి నాయక్, సక్రు నాయక్, పవన్ నాయక్, నవీన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు కృషి

▶▶ ఆరుట్ల సర్పంచ్ మానుపాటి శోభ కుమార్, ఉపసర్పంచ్ నూకం రాజు ముదిరాజ్ ▶▶ గ్రామంలో సీసీ రోడ్డు పనులు ప్రారంభం



మంచాల, మేజర్ న్యూస్ (జనవరి 05) : గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామని సర్పంచ్ మానుపాటి శోభ కుమార్, ఉపసర్పంచ్ నూకం రాజు ముదిరాజ్ అన్నారు. సోమవారం మండలంలోని ఆరుట్ల గ్రామంలోని 1, 2వ వార్డులో సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్, ఉపసర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే తమ లక్ష్యమని అన్నారు. గ్రామంలో మౌలిక వసతులు కల్పిస్తూ గ్రామ అభివృద్ధికి పాటు పడతామని అన్నారు. గ్రామంలో అవసరమైన చోట సీసీ రోడ్లు, అండర్ డ్రైనేజీ పనులను చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు శేఖర్, శ్రావణ్, జగన్నాథం, మంకు మమత, మాధవి మోహన్ రెడ్డి, పున్నం రాము, భానుప్రసాద్, బాలమణి, పద్మ, ఇమ్రాన్, సత్యం, మాజీ ఎంపీటీసీ చీరాల రమేష్, మాజీ ఎంపీపీ మంకు ఇందిర, పిఏసిఎస్ మాజీ చైర్మెన్ సికిందర్ రెడ్డి, హన్మంత్ రెడ్డి, మాజీ సర్పంచ్ అనంగల్ల యాదయ్య, మాజీ ఉపసర్పంచ్ పాండాల జంగయ్య గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ ఎండీ జానీపాష, గ్రామస్థులు కంబాలపల్లి భాస్కర్, చిందం జంగయ్య, లాలగారి జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## గ్రామంలో ప్రజల నీటి సమస్యకు పరిష్కారం చూపిన సర్పంచ్...

### హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామస్థులు



ఫరూఖ్‌నగర్, మేజర్ న్యూస్( జనవరి 05 ): గ్రామంలో ప్రజల నీటి సమస్యలకు సర్పంచ్ పరిష్కారం చూపించారు. మండల పరిధిలోని దేవునిబండ తండ గ్రామంలో నెలకొన్న త్రాగు నీటి సమస్య పరిష్కరించేందుకు ఓవర్ హెడ్ ట్యాంకు నుంచి పైప్‌లైన్ నిర్మాణ పనులను సర్పంచ్ శ్రీనునాయక్ ప్రారంభించారు. గ్రామంలో ప్రతి ఇంటికి నల్లా నీరు అందించి సమస్యను తీరుస్తున్న సర్పంచ్‌ను గ్రామ ప్రజలు అభినందిస్తున్నారు. త్వరలోనే పనులు పూర్తి చేసి నల్లా నీటిని ఇంటింటికి అందిస్తామని తెలిపారు. గ్రామ అభివృద్ధి మౌళిక వసతలు కల్పన తన బాధ్యత అని సర్పంచ్ శ్రీనునాయక్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# షాద్‌నగర్ డిసిపి పరిధిలో ఆమనగల్లు ఏసిపి ఆఫీస్‌ను కలుపొద్దు

▶▶ ఆమనగల్లులో నూతనంగా ఏసిపి కార్యాలయం ఏర్పాటు ప్రభుత్వ నిర్ణయం హర్షణీయం

▶▶ మాడ్గుల మండల ప్రజల ఇబ్బందులను గుర్తించి ఆమనగల్లు ఏసిపి కార్యాలయాన్ని మహేశ్వరం డిసిపి పరిధిలోకి తేవాలి : మాజీ ఎంపిపి జర్పుల జైపాల్‌నాయక్

మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 05): పోలీస్ కమీషనరేట్ల పునఃర్వ్యవస్థికరణలో భాగంగా ఆమనగల్లులో నూతనంగా ఏసిపి కార్యాలయం ఏర్పాటుచేయాలన్న ప్రభుత్వ నిర్ణయం హర్షణీయమని మాడ్గుల మాజీ ఎంపిపి జర్పుల జైపాల్‌నాయక్ అన్నారు. అయితే ఆమనగల్లు ఏసిపిని నూతనంగా ఏర్పాటుచేసే షాద్‌నగర్ డిసిపి పరిధిలోకి తేవడం వల్ల మాడ్గుల మండల ప్రజలకు దూరభారం పెరిగి ఇబ్బందులు తలెత్తుతాయని ఆయన పేర్కొన్నారు. ఈమేరకు సోమవారం మాజీ ఎంపిపి జైపాల్‌నాయక్ మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లాలో మారుమూల ప్రాంతమైన మాడ్గుల మండలం ఇప్పటివరకు రాచకొండ పోలీస్‌కమీషనరేట్ పరిధిలో ఉండగా ప్రభుత్వం కొత్తగా ఏర్పాటుచేస్తున్న ఫ్యూచర్‌సిటి కమీషనరేట్ పరిధిలో ఆమనగల్లు, తలకొండపల్లి, మాడ్గుల మండల పోలీస్‌స్టేషన్లను కలిపి ఆమనగల్లులో ఏసిపి కార్యాలయాన్ని ఏర్పాటుచేస్తుండడం మంచి నిర్ణయమే అయినప్పటికి ఆమనగల్లు ఏసిపి కార్యాలయాన్ని షాద్‌నగర్ డిసిపి పరిధిలోకి తేవడం వల్ల ముఖ్యంగా మాడ్గుల మండల ప్రజలకు సుమారు 100 కిలోమీటర్ల దూరభారం పెరిగి ఇబ్బందులు పెరుగుతాయన్నారు. మాడ్గుల మండల ప్రజల ఇబ్బందులను పరిగణలోకి తీసుకొని ఆమనగల్లు ఏసిపి కార్యాలయాన్ని మహేశ్వరం డిసిపి పరిధిలోకి చేర్చడం వల్ల ప్రజలందరికి మేలు చేకూరుతుందని మాజీ ఎంపిపి పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఆమనగల్లు ఏసిపి కార్యాలయాన్ని షాద్‌నగర్ డిసిపి పరిధిలో కాకుండ మహేశ్వరం డిసిపి పరిధిలో ఉంచేలా చర్యలు చేపట్టాలని మాజీ ఎంపిపి జైపాల్‌నాయక్ కోరారు.



## యాసంగి సాగుకు సరిపడా యూరియా అందుబాటులో ఉంది...

### షాద్‌నగర్ డివిజనల్ వ్యవసాయ శాఖ ఏడిఏ రమాదేవి...



ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్( జనవరి 05 ):రానున్న యాసంగి సాగుకు సరిపడా యూరియా అందుబాటోలో ఉంది అని షాద్‌నగర్ డివిజనల్ వ్యవసాయ శాఖ ఏడిఏ రమాదేవి తెలిపారు. సోమవారం మండల వ్యవసాయ శాఖ అధికారి నిశాంత్‌కుమార్ ఆధ్వర్యంలో ఫర్టిలైజర్స్ డీలర్స్‌తో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. నిబంధనలకు అనుగునంగా రైతులతో క్రమ విక్రయాలు జరపాలని, నిబంధనలకు విరుద్ధంగా ఎవ్వరు వ్యవహరించిని కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. స్టాక్ బోర్డు ఏర్పాటు చేయాలని నిత్యం తనిఖీలు ఉంటాయని సూచించారు. అదేవిధంగా రైతులు యూరియా కొరతపై ఎలాంటి ఆందోళన చెందవద్దు అని సరిపడా యూరియా అందుబాటులలో ఉందిని తెలిపారు. ఇప్పటికే 4450 బస్తాల యూరియా సరఫరా అయ్యిందని, ఇంకా 4వేల బస్తాల యూరియా రానుందని తెలిపారు. రైతులు యూరియా కోసం పట్టాదారు పాసు పుస్తకం, ఆధార్ కార్డు జీరాక్స్ లను వెంట తీసుకురావాలని వివరించారు. రైతులకు ఇబ్బందులు లేకుండా ఎప్పటికప్పుడు అధికారులు చర్యలు తీసుకోవాలని, ఏమైన ఇబ్బందులు ఉంటే తనను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణంలోని ఫల్టిలైజర్స్ డీలర్స్ తదితరులు పాల్గొన్నారు.

# టిపిసిసి లీగల్‌సెల్ రాష్ట్ర కన్వీనర్‌గా కానం గణేష్ గౌడ్



కడ్తాల్, మేజర్‌న్యూస్ (జనవరి 05): తెలంగాణప్రదేశ్ కాంగ్రెస్ కమిటి లీగల్‌సెల్ రాష్ట్ర కన్వీనర్‌గా కడ్తాల్ మండలం చల్లంపల్లి గ్రామానికి చెందిన న్యాయవాది కానం గణేష్‌గౌడ్ నియమితులయ్యారు. కాంగ్రెస్ పార్టీ (న్యాయ, మానవ హక్కుల, సమాచార హక్కుచట్టం) లీగల్‌సెల్ రాష్ట్ర కన్వీనర్‌గా గణేష్‌గౌడ్‌ను నియమిస్తూ టిపిసిసి లీగల్‌సెల్ రాష్ట్ర చైర్మన్ పొన్నం అశోక్‌గౌడ్ సోమవారం ఉత్తర్వులను జారీ చేసినట్లు గణేష్‌గౌడ్ వివరించారు. ఈ సందర్భంగా గణేష్‌గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా, 2012-2014 విద్యాసంవత్సరంలో పాలమూరు యూనివర్సిటి ఎన్ఎస్‌యుఐ అధ్యక్షుడిగా, కాంగ్రెస్ బలోపేతానికి చేసిన సేవలను గుర్తించి ఉస్మానియా విశ్వవిద్యాలయంలో న్యాయవాద వృత్తిలో పట్టా పొందిన తనను టిపిసిసి లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్‌గా, రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమించినట్లు వివరించారు. తన నియమాకానికి హాకరించిన ఏఐసిసి కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే, సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీచంద్‌రెడ్డి, ఎం.పి డాక్టర్ మల్లురవి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా గణేష్‌గౌడ్ టిపిసిసి లీగల్‌సెల్ రాష్ట్ర కన్వీనర్‌గా నియమితులైన కానం గణేష్‌గౌడ్ సోమవారం మాజీ ఎమ్మెల్యే వంశీచంద్‌రెడ్డిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలువగా గణేష్‌గౌడ్‌ను శాలువాతో సత్కరించి వంశీచంద్‌రెడ్డి అభినందించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండలంలోని



వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు, పలువురు మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నట్లు గణేష్‌గౌడ్ వివరించారు.

## కమ్మదనం గురుకులంలో ప్రవేశాలకు ఆహ్వానం....



ఫరూఖ్‌నగర్,మేజర్ న్యూస్( జనవరి 05 ):మండల పరిధిలోని కమ్మదనం గురుకుల పాఠశాలలో వచ్చే విద్యా సంవత్సరానికి గాను ప్రవేశాలను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ శారద ఒక ప్రకటనలో తెలిపారు. ఐదవ తరగతి నుండి తోమ్మిదవ తరగతి వరకు ప్రవేశాలను కల్పిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తిగల విద్యార్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మీసేవా కేంద్రాల్లో లేదా నెట్ సెంటర్లలో ప్రవేశాల కోసం ధరఖాస్తు చేసుకోవాలి అని, ఆధార్ కార్డు, బోనోఫైడ్, కుల, ఆదాయ దృవపత్రాలతో పాటు తల్లిదండ్రుల మొబైల్ నంబర్‌ని అందుబాటులో ఉంచుకొని ధరఖాస్తులు చేసుకోవాలని కోరారు. ఈనెల 21లోపు ధరఖాస్తులు చేసుకుంటే ఫిబ్రవరి 22న అర్హత పరీక్ష ఉంటుందని తెలిపారు.

# పెండింగల్ కేసులపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

▶▶ పోలీస్ స్టేషన్లలో 5ఎస్ విధానాన్ని తప్పనిసరిగా అమలు చేయాలి ▶▶ రికార్డుల నిర్వహణ పారదర్శకంగా ఉండాలి ▶▶ ప్రతి కేసు వివరాలను సకాలంలో ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి ▶▶ మహిళల భద్రత, పిల్లల రక్షణ, ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసుల విషయంలో కఠినంగా వ్యవహరించాలి ▶▶ జిల్లా పోలీస్ అధికారులతో సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా






వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 05): జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా జిల్లాలోని డీఎస్పీలు, సీఐలు, ఎస్‌హెచ్‌ఓలు మరియు ఇతర పోలీస్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లాలో నమోదైన నేరాల పరిస్థితి, కేసుల నమోదు, దర్యాప్తు పురోగతి, పెండింగ్ కేసుల స్థితిగతులను ఎస్పీ సమగ్రంగా సమీక్షించారు. ముఖ్యంగా ఎక్కువకాలంగా పెండింగ్‌లో ఉన్న కేసులపై ప్రత్యేక దృష్టి సారించి, వాటిని త్వరితగతిన పరిష్కరించేలా అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. పెండింగ్ కేసుల విషయంలో ఎటువంటి నిర్లక్ష్యం చేయకుండా డీఎస్పి మరియు ఇన్స్పెక్టర్ స్థాయి అధికారులు పర్యవేక్షణ చేస్తూ దర్యాప్తును వేగవంతం చేయాలని ఆదేశించారు. కోర్టుల్లో కేసుల ప్రాసిక్యూషన్ బలంగా ఉండేలా సాక్ష్యాధారాల సేకరణలో లోపాలు ఉండకుండా చూడాలని, ఛార్జ్‌షీట్లను గడువులోగా దాఖలు చేయాలని సూచించారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాలకు ప్రమాదాలకు దారితీసే బ్లాక్ స్పాట్లను గుర్తించి, సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుంటూ తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ట్రాఫిక్ నియమాల అమలులో ఎలాంటి రాజీ లేకుండా నిరంతర వాహన తనిఖీలు, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టాలని స్పష్టం చేశారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో సీసీటీవీ కెమెరాల ఏర్పాటు, నిర్వహణ పకడ్బందీగా ఉండేలా చూడాలని, మట్కా, జూదం, గంజాయి మరియు ఇతర అక్రమ కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపుతూ, ఎన్ఫోర్స్‌మెంట్ చర్యలను మరింత పెంచాలని, అలాంటి కార్యకలాపాల్లో పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. పోలీస్ స్టేషన్లలో 5ఎస్ విధానాన్ని తప్పనిసరిగా అమలు చేయాలని, రికార్డుల నిర్వహణ పారదర్శకంగా ఉండాలని, ప్రతి కేసు వివరాలను సకాలంలో ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని అధికారులకు సూచించారు. ప్రజలకు పోలీస్ స్టేషన్‌కు వచ్చినప్పుడు మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, నాన్-బైలబుల్ వారెంట్లు పెండింగ్ లేకుండా అమలు చేయాలని, కోర్టులతో సమన్వయం పెంచుకోవాలని సూచించారు ఫిర్యాదుదారులకు తక్షణ స్పందన అందించి నమ్మకం పెంపొందించాలని పేర్కొన్నారు. మహిళల భద్రత, పిల్లల రక్షణ, ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసుల విషయంలో అత్యంత సున్నితంగా మరియు కఠినంగా వ్యవహరించాలని ఎస్పీ ఆదేశించారు. పాత నేరస్థులు, రౌడీ షీటర్లు, అనుమానాస్పద వ్యక్తులపై నిరంతర నిఘా కొనసాగించాలని, గ్రేవ్ కేసులలో పక్కా ఆధారాలతో దర్యాప్తు పూర్తి చేసి నిందితులకు శిక్ష పడేలా చూడాలని స్పష్టం చేశారు.

గుడ్ వర్క్ చేసిన అధికారులకు క్యాష్ రివార్డ్స్ :

గత నెలలో జిల్లాలో గుడ్ వర్క్ చేసిన పోలీస్ అధికారులు ధరూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రఘురాములు, పరిగి సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, పోలీస్ సిబ్బంది నరేష్, రామకృష్ణ, పాండురంగం, మున్నయ్య, దస్తప్ప, ప్రతాప్ సింగ్, జమీల్ మరియు అనిల్ కుమార్ లను ఎస్పీ గారు క్యాస్ రివార్డ్స్ లు అందజేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా అదనపు ఎస్పీ బి. రాములు నాయక్, వికారాబాద్ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, తాండూర్ డీఎస్పీ ఎన్. యాదయ్య, పరిగి డీఎస్పీ శ్రీనివాస్, ఎఆర్ డీఎస్పీ వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

# అత్యవసర సేవలే ప్రజల ప్రాణరక్షణ

★ 108- 102 అంబులెన్స్ సేవలపై డీఎం హెచ్ఓ సంతృప్తి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 05): మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నూతన 108 ప్రోగ్రామ్ మేనేజర్ తోకల శ్రీకాంత్ సోమవారం జిల్లా వైద్యాధికారి డాక్టర్ సీ. ఉమాగౌరిను కలెక్టర్ లోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. గత మూడు నెలల కాలానికి సంబంధించిన 108, 102 అంబులెన్స్ సేవల ద్వారా ప్రజలకు అందించిన వైద్య సేవలపై సమగ్ర డేటాను డీఎంహెచ్‌ఓకు అందజేశారు. అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్ సేవలు వేగంగా, సమర్థంగా అందుతున్నందుకు డాక్టర్ ఉమాగౌరి సంతృప్తి వ్యక్తం చేసినట్లు ప్రోగ్రామ్ మేనేజర్ శ్రీకాంత్ తెలిపారు. ప్రసవాల సమయంలో గర్భిణీ మహిళలు 102 'అమ్మ ఒడి' అంబులెన్స్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని డీఎంహెచ్‌ఓ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా 108 కో-ఆర్డినేటర్ తిరుపతి కూడా పాల్గొన్నారు.

# ప్రజావాణికి 85 ఫిర్యాదులు



వికారాబాద్‌జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 05): ప్రజావాణి కార్యక్రమము లో వచ్చిన ప్రజా ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు సూచించారు.సోమవారము సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశము హాలు నందు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 85 ఫిర్యాదులు వచ్చాయని, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు ఇంచార్జి అదనపు కలెక్టర్ రాజేశ్వరి, అదనపు కలెక్టర్ సుదీర్, ట్రైని కలెక్టర్ హర్స్ చౌదరి, ఆర్ డి ఓ మంగీ లాల్, ఆర్ డి ఓ వాసు చంద్ర,డి ఆర్ డి ఓ శ్రీనివాస్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. పెన్షన్, వ్యవసాయం, గృహనిర్మాణ శాఖ, భూ సమస్యలకు సంబంధించిన పిర్యాదులు వచ్చాయని, అట్టి ఫిర్యాదులను సంబంధిత అధికారులు దరఖాస్తు లను పెండింగ్ లో ఉంచ కుండా ప్రజ ల సమస్యలను సత్వరమే పరిష్కరించెందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# శంకరం కంటి ఆసుపత్రి వారి ఉచిత వైద్య శిబిరం

★ కి.శే గొట్టిగ మహిపాల్ రెడ్డి జ్ఞాపకార్థం కోటబాసుపల్లి గ్రామంలో సిటీ కేబుల్ ఎండి, గొట్టిగ నరసింహారెడ్డి (బాబన్న) ఆదేశాల మేరకు గొట్టిగ సంధ్యారాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు








తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (జనవరి 05): తాండూరు మండల పరిధిలోని కోట బాస్ పల్లి గ్రామంలో శంకరం కంటి ఆసుపత్రి ద్వారా క్రీస్తు శేషులు గొట్టిక మైపాల్ రెడ్డి జ్ఞాపకార్థం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని గ్రామ కాంగ్రెస్ యువ నాయకురాలు గొట్టిగ సంధ్య రాజ శేఖర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ స్వరూప వెంకట్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా గొట్టిగ సంధ్య రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి సహకారంతో, ఎల్ ఎన్ ఆర్ యువసేన లొంక నర్సిములు పర్యవేక్షణలో శంకర కంటి ఆసుపత్రి సౌజ్యనంతో... ఉచిత కంటి వైద్య శిబిరం చెయ్యడం జరిగిందన్నారు. తాండూరు మండల పరిధిలోని మల్కాపూర్, మిట్టబాస్పల్లి గుంత బాస్ పల్లి అయినల్లి గ్రామాల ప్రజలు ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్నారు కంటి వైద్య శిబిరం తో పాటు కోట బాస్ పల్లి గ్రామంలో యువత మార్గంలో నడిచేందుకు పోలీసు వారి సహకారంతో కళా బృందాలచే అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయడానికి కృషి చేస్తానని అన్నారు. ఈ వైద్య శిబిరంలో సుమారు 300 మందికి ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి,50 మందికి ఉచిత ఆపరేషన్ కోసం హైదరాబాద్ లోని శంకర కంటి ఆసుపత్రి కి రిఫర్ చేశారు.

వీరందరికీ దగ్గరుండి హైదరాబాద్ తీసుకెళ్లి ఆపరేషన్ చేయించి తిరిగి గ్రామానికి క్షేమంగా తీసుకువస్తామని గొట్టిగ సంధ్యారాజశేఖర్ రెడ్డి తెలిపారు. కొట్ట బాస్ పల్లి గ్రామ సమీపంలో ఉన్న సిమెంట్ కర్మాగారాల ద్వారా గ్రామంలో వివిధ వైద్య శిబిరాలను ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని అన్నారు. గ్రామంలోని యువకులు ఉచిత వైద్య శిబిరానికి వారి యొక్క సహాయక సహకారాలు అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు గ్రామంలో ఇక మున్ను ముందు ఎన్నో ప్రజలకు ఉపయోగపడే పనులను చేసేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సిరిగిరి పెట్ వెంకట్రాంరెడ్డి చాకలినర్సిములు మిట్టబాష్పల్లి కరణ్ కోట్ జగదీష్, గ్రామ వార్డు సభ్యులు తలారి లక్ష్మి, వడ్డే చిట్టెమ్మ, వడ్డే ప్రకాష్, వడ్డే నగేష్,కరుణ నీ నర్సింహా రావు, జగదీష్, వెంకటేష్, గ్రామయువకులు. పి. రవి, బోయిని జగదీష్, బోయిని విగ్నేష్, కొండని శీను, చిప రాజు, ఎండి బాబు, సిహెచ్ విజయ్, మాల సురేష్, రామప్ప, వడ్డే కళ్యాణ్ నరసప్ప, మహేష్, పరశురాం, పి. శ్రీనివాస్, ఎల్ఎన్ఆర్ యువసేన యువకులు సంగమేశ్వర్, వెంకటేష్,శంకరం ఆస్పత్రి డాక్టర్లు సింధు, పలాగ్, విజయ్ ఉష, గ్రామ ప్రజలు వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి

తాండూరు రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 05): ప్రధానోపాధ్యాయులు నాగప్ప ప్రముఖ సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను జినుగుర్తి ఎంపీపీఎస్ పాఠశాలలో శనివారం ఘనంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగప్ప ఆధ్వర్యంలో నిర్వహించారు. మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాకు కృషిచేసిన మహానీయుడు కొనియాడారు సంఘ సంస్కర్తగా పూలే అందించిన సేవలు గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో మహిళ దినోత్సవం నిర్వహించి మహిళలకు ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో జయ శ్రీ భాగ్యశ్రీ సప్న కుమారి సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో భాను ప్రకాష్, నరసింహులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# చేవెళ్ల జిల్లా కోసం చేసిన ఉద్యమంలో నమోదైన కేసులను ఎత్తేయాలి

## సీఎస్ రామకృష్ణారావుకు వినతి చేసిన రాష్ట్ర పొల్యూషన్ బోర్డు మెంబర్ చింపుల సత్యనారాయణరెడ్డి

రంగారెడ్డి, మేజర్ న్యూస్ (జనవరి5) : చేవెళ్లను జిల్లా చేయాలని డిమాండ్ చేస్తూ 2016 సంవత్సరంలో చేసిన ఉద్యమంలో నమోదైన కేసులను ఎత్తేయాలని రాష్ట్ర పొల్యూషన్ బోర్డు మెంబర్ చింపుల సత్యనారాయణరెడ్డి కోరారు. యువకులు, రైతులు, రాజకీయ నాయకులపై నమోదైన కేసులను ఎత్తేయాలని కోరుతూ సోమవారం రాష్ట్ర చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావుకు.. రాష్ట్ర పొల్యూషన్ బోర్డు మెంబర్ చింపుల సత్యనారాయణరెడ్డి వినతి పత్రం సమర్పించారు. చేవెళ్ల జిల్లా కోసం 2016లో పార్టీలకతీతంగా ఉద్యమించడం జరిగిందన్నారు. ఈ ఉద్యమంలో ప్రభుత్వానికి ఎలాంటి నష్టం జరగలేదన్నారు. శాంతియుతంగా నిరసనలు తెలిపినట్లు చెప్పారు. యువకులు, రైతులు, సామాజిక కార్యకర్తలపై చేవెళ్ల పోలీస్టేషన్‌లో 143, 147, 341, 186, 188 ఆర్/డబ్ల్యు 149 ఐపీసీ సెక్షన్ల కింద (క్రైమ్ నెంబర్ 178/2016 నుంచి 186/2016, 189/2016) నమోదైనట్లు చెప్పారు. సుమారు 300 మందిపై కేసులు నమోదైనట్లు, ఈ కేసుల్లో సీసీ నెంబర్ 185/2018 నుంచి 193/2018, 231/2018 కింద చార్జిషీట్లు దాఖలు చేయడం జరిగిందన్నారు. చేవెళ్ల ప్రజలపై నమదైన కేసులను ఎత్తివేయాలని పలు మార్లు విజ్ఞప్తులు చేసినా కేసులు అలాగే ఉన్నాయని, చేవెళ్ల ప్రజలపై నమోదైన అన్ని కేసులను సమీక్షించి ఉపసంహరించచేయాలని ఆయన కోరారు.



# రైతులకు యూరియా కొరత లేకుండా ముందస్తు చర్యలు

- జిల్లాలో సమృద్ధిగా యూరియా నిల్వలు
- అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 05)ః మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్‌లో జిల్లాలో యూరియా కదలికలపై జిల్లా అదనపు కలెక్టర్ డి. విజయేందర్ రెడ్డి, కమిషనర్ మరియు డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ కార్యాలయం నుంచి వచ్చిన నోడల్ అధికారి ఆశా కుమారితో కలిసి తన ఛాంబర్‌లో సోమవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రైతుల అవసరాలకు అనుగుణంగా యూరియా సరఫరా నిరంతరంగా ఉండాలని, ఎలాంటి కొరత ఏర్పడకుండా ముందుగానే చర్యలు తీసుకోవాలని జిల్లా వ్యవసాయ శాఖాధికారులను ఆదేశించారు. యూరియా నిల్వలు, రోజు వారి పంపిణీ, భవిష్యత్తులో అవసరమయ్యే పరిమాణంపై జిల్లా వ్యవసాయ శాఖాధికారి కె. చంద్రకళను అడిగి వివరాలు తెలుసుకున్నారు. 04.01.2026 నాటికి జిల్లాలో ప్రైమరీ అగ్రికల్చర్ కో- ఆపరేటివ్ సొసైటీలలో 173.025 మెట్రిక్ టన్నులు, ప్రైవేట్ డీలర్ల వద్ద 210.06 మెట్రిక్ టన్నులు, మార్క్‌ఫెడ్ బఫర్‌లో 405.135 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు ఉన్నట్లు అధికారులు తెలిపారు. మొత్తం కలిపి జిల్లాలో 788.22 మెట్రిక్ టన్నుల యూరియా స్టాక్ అందుబాటులో ఉందని నివేదించారు. ఈ సమావేశంలో జిల్లా కో- ఆపరేటివ్ అధికారి వెంకట్ రెడ్డి, డీఎం మార్క్‌ఫెడ్ శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు. తదుపరి నోడల్ అధికారి ఆశా కుమారి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో పర్యటించి దేవరయాంజల్ ప్రైమరీ అగ్రికల్చర్ కో- ఆపరేటివ్ సొసైటీతో పాటు హకీంపేట్ ఫార్మర్స్ సిండికేట్ కో- ఆపరేటివ్ సొసైటీని పరిశీలించారు. యూరియా స్టాక్, నిల్వల పరిస్థితులను ఆమె పరిశీలించి రైతులకు సరఫరా సజావుగా జరగాలని అధికారులకు సూచించారు. జిల్లాలో రైతులకు యూరియా పూర్తిగా అందుబాటులో ఉందని, అవసరమైన మేరకు మాత్రమే కొనుగోలు చేసుకోవాలని ఆమె రైతులకు సూచించారు. యూరియా కొరతపై ఎలాంటి ఆందోళన అవసరం లేదని వ్యవసాయ అధికారులు స్పష్టం చేశారు.



# నిరంతరం తనిఖీలు చేసి కల్తీని అరికట్టాలి

## జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి



రంగారెడ్డి, మేజర్ న్యూస్ (జనవరి5) : నిరంతర తనిఖీలు చేపట్టి కల్తీని అరికట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి అన్నారు. సోమవారం జిల్లా స్థాయి ఆహార భద్రత స్టాండింగ్ కమిటీ మీటింగ్‌ను నిర్వహించారు. జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించి ఈ సమావేశంలో ఆహార భద్రత కోసం తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. జిల్లాలోని రెసిడెన్షియల్ పాఠశాలలో నాణ్యమైన భోజనం అందించాలని, ఎలాంటి ఫుడ్ పాయిజన్ కేసులు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. తరచూ తనిఖీలు చేస్తూ కల్తీని అరికట్టేలా చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాల విద్యార్థినులకు నిత్యం హెల్త్‌క్యాంపులు నిర్వహించాలని, రైతులకు పెస్టిసైడ్ రహిత పంటలను పండించే విధంగా అవగాహన కల్పించాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలకు సరఫరా చేస్తున్న ఆహార పదార్థాలు నాణ్యంగా ఉండాలని సూచించారు. ఈ సమావేశంలో ఆహార భద్రతాధికారులు, డీఎంహెచ్‌వో లలితాదేవి, జిల్లా అగ్రికల్చర్ అధికారి ఉష,, డీఈవో సుశీందర్‌రావు, సివిల్‌సప్లయ్ డీఎం, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఓటరు జాబితాలో తప్పులు

- 34 వార్డుల్లో తప్పుల తడకగా ఓటరు జాబితా
- అభ్యంతరాలు వ్యక్తం చేసిన వివిధ రాజకీయ పార్టీ నాయకులు

వికారాబాద్, మేజర్ న్యూస్ (జనవరి 05)ః రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ ఎన్నికలు నిర్వహించేందుకు చర్యలు చేపట్టింది. ఈ మేరకు మున్సిపల్ అధికారులకు ఓటర్ల జాబితాను సిద్ధం చేయాలని ఈసి ఆదేశాలు జారి చేసింది. దీంతో వికారాబాద్ మున్సిపల్ అధికారులు డ్రాఫ్ట్ ఓటరు జాబితాను సిద్ధం చేసి శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో ప్రదర్శించారు. ఈ జాబితాను వివిధ వార్డుల నాయకులు పరిశీలించగా వారు ఆశ్చర్యానికి గురయ్యారు. మున్సిపల్‌లో ఉన్న 34 వార్డులకు అన్ని వార్డుల్లో తప్పుల తడకగా ఓటరు జాబితాను ప్రదర్శించడంతో పలువురు నాయకులు అభ్యంతరాలు వ్యక్తం చేశారు. ఒక్కొక్క వార్డుల్లో 100కు పైగా ఓటర్లు గల్లంతు కావడంతో అధికారుల పని తీరుపై స్థానికులు మండిపడుతున్నారు. ఒక వార్డులో ఉన్న పేర్లు మరో వార్డులో పడడంతో ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇందులో 28 వార్డు జాబితాలో సిద్దులూరు, ఆలూరు గ్రామ ఓటర్ల పేర్లు, మద్గుల్‌చిట్టంపల్లి వార్డుల్లో ఇతర వార్డుల ఓటర్లు, ఎంఐజి కాలనీ వార్డుల్లో అంబేద్కర్ నగర్ కాలనీ వార్డు ఓటర్లు పడడంతో నాయకులు అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు. సోమవారం రాజకీయ నాయకులతో సమావేశం ఏర్పాటు చేసిన మున్సిపల్ కమీషనర్ జాకిర్ అహ్మద్‌కు నాయకుల అభ్యంతరాలను వివరించారు. ఏ ఒక్క వార్డుల్లో కూడా సరైన విధంగా జాబితా లేదని ఏ వార్డు ఓటర్లను ఆ వార్డుల్లోనే ఉంచాలని తెలిపారు. ఈ మేరకు మున్సిపల్ కమీషనర్‌కు ఓటరు జాబితాపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తు వివిధ పార్టీ నాయకులు వినతి పత్రం అందజేశారు. కమీషనర్ నాయకులతో నిర్వహించిన సమావేశంలో ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలుపాలని స్పష్టమైన ఓటరు జాబితాను ఈ నెల 10వ తేదీ నాటికి సరైన విధంగా విడుదల చేయడం జరుగుతుందని తెలిపారు.



# అన్ని అనుమతులు తీసుకొని వెంచర్లు ఏర్పాటు చేయాలి

## - షాద్‌నగర్ డిఎల్పీవో మల్లారెడ్డి



కొందుర్గు, మేజర్‌న్యూస్(జనవరి 05): అన్ని అనుమతులు తీసుకొని వెంచర్లను ఏర్పాటు చేయాలని షాద్‌నగర్ డిఎల్పీవో మల్లారెడ్డి అన్నారు. మండల కేంద్రంలో శివారులో సుమారు 23 ఎకరాల్లో ఎలాంటి అనుమతులు తీసుకోకుండా నిర్మాణం చేస్తున్న సంపద నెక్స్ట్ జెన్ వెంచర్‌లో ప్రహరిగోడను సోమవారం అధికారులు కూల్చివేయించారు. ఈ సందర్భంగా డిఎల్పీవో మల్లారెడ్డి మాట్లాడుతూ వెంచర్ల ఏర్పాటుకు అన్ని రకాల అనుమతులు తప్పని సరిగా తీసుకోవాలని, ధరఖాస్తు చేసుకొని, పనులు చేయవద్దని, అనుమతులు వచ్చాకే పనులు చేయాలని, పనుల్లో కూడా నాణ్యత పాటించాలని సూచించారు. గ్రామ సర్పంచ్ చౌడపురం ప్రభాకర్ మాట్లాడుతూ తమ పాలకవర్గం ఈ వెంచర్ విషయంలో ఎలాంటి జోక్యం చేసుకోలేదని తెలిపారు. అన్ని అనుమతులు వచ్చాకే వెంచర్ పనులు చేయాలని నిర్వాహకులకు సర్పంచ్ ప్రభాకర్ సూచించారు. డిఎల్పీవో వెంట ఎంపివో విజయకుమార్ పాల్, ఉప సర్పంచ్ సి చంద్రశేఖర్, పంచాయితీ కార్యదర్శి సురేఖ, వార్డు సభ్యులు ఉన్నారు.



# క్రీడాకారిణి కేయ కోసరాజుకు గోల్డ్ మెడల్



మణికొండ , మేజర్ న్యూస్ (జనవరి 05)ః నమోరిహ్ సురోటో మెమోరియల్ తెలంగాణ ఓపెన్ సబ్ జూనియర్ బ్యాడ్మింటన్ 2026లో మ్యాచ్‌పాయింట్ క్రీడాకారిని కేయ కోసరాజు అండర్ 13 గర్ల్స్ సింగిల్స్‌లో అద్భుతమైన ఆటతో గోల్డ్ మెడల్ సాధించింది. ప్రీ క్వార్టర్స్ ఫైనల్ మ్యాచ్‌లో గోపిచంద్ అకాడమీ క్రీడాకారిణి ఆధ్యారెడ్డి మీది గెలిచి అందరిని తన ఆట తీరుతో ఆకట్టుకుంది. ముఖ్యఅతిధులుగా ఇంటర్‌నేషనల్ ప్లేయర్స్ అశ్విని పోన్నప్ప మరియు సుమత్‌రెడ్డి పాల్గొని ఈ సందర్భంగా విజేతలకు ఎ జోన్ అకాడెమీ వారు ట్రోఫీ మరియు సర్టిఫికేట్ బహుకరించారు. ఈ కార్యక్రమంలో మ్యాచ్‌పాయింట్ చైర్మన్ హెడ్ కోచ్ వేణుముప్పాల, మ్యాచ్‌పాయింట్ కోచ్‌లు విక్రమ్, శివ, యశ్వంత్, ప్రకాశ్, రమేష్, సిద్దారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఘట్కేసర్ సర్కిల్‌లో ఘనంగా వీడ్కోలు సన్మానం

★ డిప్యూటీ కమిషనర్ భాస్కర్ రెడ్డి సేవలకు ప్రశంసల వెల్లువ





కీసర, మేజర్ న్యూస్ (జనవరి 05)ః ఘట్కేసర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ వాణి ఆధ్వర్యంలో డిప్యూటీ కమిషనర్ భాస్కర్ రెడ్డి కి ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించి ఆప్యాయంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సంతోష్ కుమార్ భాస్కర్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ... భాస్కర్ తన విధి నిర్వహణలో నిబద్ధత, క్రమశిక్షణతో ప్రజలకు మెరుగైన సేవలు అందించారని కొనియాడారు. పరిపాలనలో పారదర్శకత, సమయపాలనతో పనులను సమర్థవంతంగా నిర్వహించి సర్కిల్ అభివృద్ధికి కీలకంగా దోహదం చేశారని పేర్కొన్నారు. ఆయన కొత్త బాధ్యతల్లో మరింత విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఘట్కేసర్ సర్కిల్ కార్యాలయ సిబ్బంది అందరూ పాల్గొని భాస్కర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమం స్నేహపూర్వక వాతావరణంలో సాగింది

# అపోలో ఫార్మసీ నందు ఉద్యోగ అవకాశాలు

★ జిల్లా ఉపాధి కల్పనా అధికారి షేక్ అబ్దుస్ సుభాన్



వికారాబాద్, మేజర్‌న్యూస్ (జనవరి 05)ః అపోలో ఫార్మసీ నందు ఉద్యోగ అవకాశాలు ఉన్నట్లు జిల్లా ఉపాధి కల్పనా అధికారి షేక్ అబ్దుస్ సుభాన్ తెలిపారు. జిల్లా ఎంప్లాయిమెంట్ కార్యాలయము, ఐటిఐ క్యాంపస్ వికారాబాదు నందు జనవరి 07 బుధవారం ఉదయము 10:30 గంటలకు జాబ్ మేళా ను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. అపోలో ఫార్మసీ లో సుమారు 100' పోస్టులు ఫార్మసిస్ట్ ,ఫార్మసీ అసిస్టెంట్, అప్రెంటిసిషిప్ పోస్టులు వికారాబాద్, హైదరాబాద్ లో ఉన్నాయని వీటికి నిరుద్యోగ యువతీ, యువకులు అందరూ అర్హులని తెలిపారు. ఇట్టి ఉద్యోగానికి పదవ తరగతి, ఇంటర్ డిగ్రీ, బి -ఫార్మా,డి-ఫార్మ్ ,ఎం -ఫార్మసీ విద్యా అర్హత కలిగి ఉండాలని ఆయన అన్నారు. ఇట్టి ఉద్యోగాలు వికారాబాద్, హైదరాబాద్ లో ఉన్నాయని ఈ జాబ్ మేళ ద్వారా ఎంపిక అయినా వారికీ నేరుగా ఉద్యోగం కల్పించబడును అని ఆయన అన్నారు.ఇట్టి అవకాశాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అన్నారు. ఇతర వివరములకు జాబ్ మేళా నిర్వాహకుడు మియా సాబ్ 9676047444 ద్వారా సంప్రదించవచ్చునని ఆయన ఆ ప్రకటనలో తెలిపారు.

# ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులు ఇసుక కోసం ఎమ్మార్వో కార్యాలయం వద్ద ఆందోళన

▶▶ ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక అనుమతులు ఇవ్వాలని డిమాండ్ ▶▶ స్థానిక ఎమ్మార్వోకు వినతిపత్రం అందజేత




యాలాల మేజర్ న్యూస్ (జనవరి 05)ః మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయానికి ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులు తరలివచ్చారు.కార్యాలయం ముందు బైటాయించి నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా పలువురు లబ్దిదారులు మాట్లాడుతూ.. ప్రభుత్వం మండలంలో 42 మంది లబ్దిదారులకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసిందని తెలిపారు.ఇప్పటివరకు స్లాబ్ దశ వరకు నిర్మాణాలు చేపట్టినట్లు వెల్లడించారు. అయితే ఇండ్ల నిర్మాణానికి ఇసుక కొరత ఏర్పడడంతో నిర్మాణాలు ఆగిపోయాయని చెప్పుకొచ్చారు.ఇసుక తరలింపుకు అనుమతులు ఇవ్వాలని అధికారులను కోరినా పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తంచేశారు.ఇతర మండలాల్లో ఇదిరమ్మ ఇండ్లకు ఉచితంగా ఇసుక మంజూరు చేస్తున్నారని, ఇక్కడ మాత్రం అధికారులు పట్టించుకోవడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు.కార్యాలయం ముందు లబ్దిదారులు చేస్తున్న దర్నావద్దకు తహసీల్దార్ వెంకట స్వామి చేరుకుని మాట్లాడి నచ్చజెప్పే ప్రయత్నం చేశారు.మండలంలో ఉన్న కాక్రవేణి కాగ్నానదిలో నుంచి ఇసుక అనుమతులు ఇవ్వకుండా.. కొడంగల్, బషీరాబాద్, పెద్దేముల్ మండలాల్లో నుంచి ఇసుక తరలింపుకు అనుమతులు ఉండడంతో లబ్దిదారులు మరింత ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇక్కడ అనుమతులు ఇవ్వకుండా 30 కిలోమీటర్ల దూరం నుంచి ఏ విధంగా తెచ్చుకోవాలని ప్రశ్నించారు.మండలంలోనే కాక్రవేణి.కాగ్నానది ఉన్న ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక అనుమతులు ఇవ్వాలని అధికారులను డిమాండ్ చేస్తూ..యాలాల ఎమ్మార్వో వెంకటస్వామికి వినతిపత్రం అందజేశారు.

# ప్రారంభమైన స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలు



ఘట్‌కేసర్, మేజర్ న్యూస్ (జనవరి 05)ః ఘట్‌కేసర్ లోని గురుకుల్ జూనియర్ కళాశాల మైదానంలో స్వామి వివేకానంద జయంతి ఉత్సవ వారోత్సవాల ప్రారంభ వేడుకలు ఘనంగా జరిగాయి.స్వామి వివేకానంద ఆదర్శాలను పిల్లలలో, యువకులలో నింపడానికి క్రీడా పోటీలు, వ్యాసరచన పోటీలు సహా వివిధ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఉత్సవ కమిటీ కన్వీనర్ విప్పర్ల హనుమాన్ తెలిపారు.ఈ వారోత్సవాలలో క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, క్యారమ్స్, బాడ్మింటన్ క్రీడలు నిర్వహిస్తున్నట్లు కో-కన్వీనర్లు బచ్చు నగేష్ కుమార్, సోమసాని రమేష్ తెలిపారు.ఈ కార్యక్రమానికి అతిథులుగా సింగిరెడ్డి రాంరెడ్డి, ఏనుగు సుదర్శన్ రెడ్డి, ముల్లి పావని జంగయ్య యాదవ్, బండారి శ్రీనివాస్ గౌడ్, కొమ్మిడి మైపాల్ రెడ్డి , మారం లక్ష్మారెడ్డి, సార శ్రీనివాస్ గౌడ్, రేసు లక్ష్మారెడ్డి, కడాపోల్లా మల్లేష్, ఎండీ సీరాజ్,మేకల దాస్, తోట వీరేష్ కుమార్,బర్ల దేవేందర్, విక్రాంత్ రెడ్డి, ప్రదీప్ రెడ్డి, శ్రీధర్, సంజీవ రెడ్డి, నిర్వాహకులు,అంకం చందు యాదవ్, కొమ్మిరిశెట్టి ఉదయ్ , పల్లె శివ, పోట్లచెరువు సుమిత్, నాయకులు పాల్గొన్నారు.

# హరితహారం మొక్కల రక్షణ ఎవరి బాధ్యత..

★ చెట్లను నరికి వేస్తే పట్టించుకోరా..?







మేడ్చల్, మేజర్ న్యూస్ (జనవరి 05)ః మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, పూడూర్?కిష్టాపూర్ డివిజన్ పరిధిలోని అత్వెల్లి గ్రామంలో జాతీయ రహదారి?44 రోడ్డు ప్రక్కన హరితహారం కార్యక్రమంలో భాగంగా నాటిన చెట్లను అక్రమంగా నరికి వేసిన ఘటన స్థానికంగా తీవ్ర విమర్శలకు దారితీస్తోంది. రహదారి పక్కన నాటిన చెట్లు షోరూమ్‌కు అడ్డుగా ఉన్నాయనే కారణంతో, ఎలాంటి అనుమతులు లేకుండా హరితహారం చెట్లను ఎడాపెడా నరికి వేసినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు.హరితహారం కింద నాటిన చెట్లను అనుమతులు లేకుండా నరికి వేయడానికి ఎవరికీ హక్కు లేదని, అయినా షాపింగ్ మాల్స్, షోరూములు, దుకాణాలు, ఇళ్ల ముందు అడ్డుగా ఉన్నాయంటూ యజమానులు తమ ఇష్టానుసారంగా చెట్లను తొలగిస్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై పలుమార్లు మున్సిపల్ అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ, కనీసం స్పందన లేకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత హరితహారం అధికారులకు ఫిర్యాదు చేసినా, పరిశీలించేందుకు వెళ్లే సమయం లేదని చెప్పడం విడ్డూరంగా ఉందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. హరితహారం కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టి లక్షలాది రూపాయలు వెచ్చించి మొక్కలు నాటించినా, కొందరి స్వార్థ ప్రయోజనాల కోసం పచ్చని, నీడనిచ్చే చెట్లను నిర్దాక్షిణ్యంగా నరికి వేయడం ఆందోళన కలిగించే అంశంగా మారింది. ఇకనైనా బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, హరితహారం మొక్కల రక్షణకు స్పష్టమైన చర్యలు చేపట్టాలని స్థానికులు అధికారులను డిమాండ్ చేస్తున్నారు. పచ్చదనాన్ని కాపాడాల్సిన బాధ్యత ఎవరిది అనే ప్రశ్న ప్రజల్లో గట్టిగా వినిపిస్తోంది.

# గడపగడపకు సర్పంచ్ కార్యక్రమం

★ శ్రీకారం చుట్టిన సర్పంచ్ కరుణం కీర్తి రామక్రిష్ణ



వికారాబాద్ , మేజర్ న్యూస్ (జనవరి 05)ః గ్రామ పంచాయతీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు వికారాబాద్ జిల్లా, మోమిన్పేట మండలంలోని కోలుకుంద గ్రామ సర్పంచ్ కరుణం కీర్తి రామక్రిష్ణ గ్రామస్తుల సమస్యలను తెలుసుకునేందుకు గడప గడప కు సర్పంచ్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. దీనిలో భాగంగా సోమవారం సర్పంచ్ కరుణం కీర్తి రామక్రిష్ణ, ఉప సర్పంచ్ మహేందర్రెడ్డి, గ్రామ పంచాయతీ వార్డు సభ్యులతో కలిసి ఇంటింటికి వెళ్లి సమస్యలు తెలుసుకున్నారు. విద్యుత్, నీరు, డ్రైనేజీ తదితర సమస్యలను గ్రామస్తులను అడిగి తెలుసుకుని నోట్ చేసుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ కరుణం కీర్తి రామక్రిష్ణ మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో ప్రతి నెల మూడు రోజుల పాటు గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రతి గడప గడపకు వెళ్లి ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకుని వాటిని పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చామన్నారు. దీనిలో భాగంగా ఈ కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభించామని తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని నేరవేరుస్తామని మరోసారి గుర్తు చేశారు. గ్రామ సర్పంచ్గా ప్రమాణ స్వీకారం చేసిన రోజే క్రిస్మస్ కానుక కింద మహిళలకు చీరలు, పురుషులకు షర్ట్, ధోతి లను పంపిణీ చేసినట్లు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు శంకర్, ఖాసీం, గందె నాగమణి, గొల్ల రాజమణి, స్వరూప, బిచ్చప్ప తదితరులు పాల్గొన్నారు.

# ఘట్‌కేసర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్‌ను కలిసిన ఎదులాబాద్ డివిజన్ బిఆర్ఎస్ నాయకులు



ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(జనవరి 05)ః ఘట్‌కేసర్ సర్కిల్ నూతన డిప్యూటీ కమిషనర్ వాణిని సోమవారం ఎదులాబాద్ డివిజన్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. మండల బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి పన్నాల కొండల్ రెడ్డి ఆధ్వర్యంలో సర్కిల్ కార్యాలయంలోని ఆమె చాంబర్ కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరినట్లు పన్నాల కొండల్ రెడ్డి తెలిపారు. డొంకెని బిక్షపతి గౌడ్, పెద్దోళ్ల రమేష్, మంకం రవి, ఏలుసాని ఐలయ్య యాదవ్, కొలిచెలిమే వీరేశం, బొడిగె శ్రీనివాస్ గౌడ్, దయాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మా వాళ్ళనే నమ్మాను.... మా వాళ్ళే కొంపముంచారు...?



జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( జనవరి:5): చౌదరి గూడెం గ్రామములో మొన్న జరిగిన సర్పంచ్ ఎన్నికలలో నేను మా బి జే పి పార్టీ తరపున 10 వ వార్డు సభ్యులు గా నామినేషన్ దాఖలు చేయడం జరిగింది అని గ్రామ బి జే పి పార్టీ నాయకులు నల్ల ప్రభు అవేదన వ్యక్తం చేశారు. కానీ నేను నమ్ముకున్న వాళ్ళు నన్ను ఓటమి పాలు చేశారని ఆయన అవేశం వ్యక్తం చేశారు. ఆ ఎన్నికలలో సర్పంచ్ అభ్యర్థి శ్వేత చంద్రబాబు గౌడ్ చెప్పడం తోనే నేను బరిలో ఉండటం జరిగిందని ఆయన తెలిపారు. తనకు గుర్తు కేటాయించిన తర్వాత రోజునుండి గ్రామ బి జే పి పార్టీ నేతలు కుట్ర చేశారు కానీ నాకు అండగా నిలబడలేదు అని ఆయన పేర్కొన్నారు.

## రేగడి దోస్వాడ,మక్తగూడ అసైన్డ్ భూమి రైతులకు శాశ్వత పట్టాలు ఇవ్వాలని కలెక్టర్‌కు వినతిపత్రం

### సిపిఎం రంగారెడ్డి జిల్లా కార్యదర్శి మాజీ జడ్పిటిసి సభ్యులు పగడాల యాదయ్య





షాబాద్, మేజర్ న్యూస్ (జనవరి 05) రేగడి దోస్వాడ, మక్తగూడ గ్రామాల సర్పంచులు పావని రమణారెడ్డి, మానస నారాయణరెడ్డి ల ఆధ్వర్యంలో రెండు గ్రామాల 102 సర్వే నెంబర్ విస్తీర్ణం 272 ఎకరాలకు ల్యాండ్ పూలింగ్ సంబంధించిన రైతులు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి ని కలిసి మా భూములను ప్రభుత్వం లాక్కోవద్దని, మా భూములకు శాశ్వత పట్టాలు ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఎం రంగారెడ్డి జిల్లా కార్యదర్శి మాజీ జెడ్పిటిసి సభ్యులు పగడాల యాదయ్య హాజరై మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలో భాగంగా అసైన్డ్ భూములు ఉన్న రైతులకు శాశ్వత పట్టాలిస్తామని హామీ ఇవ్వడం జరిగింది.ఆ హామీ ప్రకారం అసైన్డ్ భూమి ఉన్న రైతులకు శాశ్వత పట్టాలివ్వాలని,ప్రభుత్వం దుర్మార్గంగా ఆలోచించి అసైన్డ్ భూములు లాక్కోవాలని చూస్తే రేగడి దోస్వాడ మరో లగచర్ల గా మారుతుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.రేగడి దోస్వాడ, మక్తగూడెం గ్రామాలలో 102 సర్వే నెంబర్ల భూములలో ప్రతి పొలంలో బోర్లు ఉన్నాయని,సంవత్సరానికి రెండు పంటలు పండిస్తున్నారని, పశుపోషణ ద్వారా సమాజానికి పాల ఉత్పత్తులు అందిస్తున్నారని అలాంటి భూములకు ప్రభుత్వం శాశ్వత పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం చేవెళ్ల డివిజన్ కార్యదర్శి అల్లి దేవేందర్, రేగడి దోస్వాడ, మక్తగూడ గ్రామాల సర్పంచులు పావని రమణారెడ్డి, మానస నారాయణరెడ్డి మాజీ సర్పంచులు ఎలికట్ట రాములు, శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపిటిసి రామచంద్రయ్య,మాజీ ఉపసర్పంచ్ గుండాల శ్రీనివాస్,గ్రామస్తులు ఎలికట్ట జంగయ్య,పల్గుట్ట జంగయ్య,కుంటోల్ల శేఖర్,జిల్లెల్ల రాజారత్నం, జంగల్ల రాజేష్,శంకర్ యాదవ్, సదానందం పల్గుట్ట రవి రెండు గ్రామాల రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆందోళన వద్దు.. అందరికీ యూరియా అందిస్తాం

★ మండల వ్యవసాయ అధికారి వెంకటేష్



మంచాల, మేజర్ న్యూస్ (జనవరి 05) : రైతులు ఆందోళన చెందవద్దని ప్రతి రైతుకు యూరియాను అందజేస్తామని మండల వ్యవసాయ అధికారి వెంకటేష్ అన్నారు. సోమవారం పిఏసిఎస్ సెంటర్ వద్ద రైతులకు సరఫరా చేస్తున్న యూరియా పంపిణీని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత అక్టోబర్ నెల నుంచి ఈ రోజు వరకు పిఏసిఎస్ ద్వారా 2700 బస్తాలు (121.5 మెట్రిక్ టన్నులు) యూరియాను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. యూరియా నిరంతరాయంగా సరఫరా జరుగుతుందని, రైతులు ఎవరూ ఆందోళన చెందవద్దని సూచించారు.పంటల అవసరాలకు అనుగుణంగా కొనుగోలు చేయాలన్నారు. యూరియా కావాల్సిన రైతులు తమ ఆధార్ కార్డు, పట్టాదారు పాస్‌బుక్ కాఫీలు తీసుకువచ్చి, వివరాలను నమోదు చేసుకున్న తర్వాత యూరియా బస్తాలను తీసుకోవాలని ఆయన సూచించారు.

## మీ సమస్య మా బాధ్యత




మణికొండ , మేజర్ న్యూస్ (జనవరి 05)ః మణికొండలోని పుప్పాలగూడా బయుత్‌కాలనీ పరిసర ప్రాంతంలోని బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు సోమవారం చేపట్టిన మీ సమస్య మా భాద్యత కార్యాక్రమం పాయినీర్ కాలనీ, వెంకటేశ్వర కాలనీ, పాషా కాలనీ, అల్జాపూర్ తదితర ప్రాంతంలోని బాటసారులను బిఆర్ఎస్ నాయకులు కలసి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆనంద్‌హోమ్స్ తమ వద్ద పనిచేస్తున్న వారి కడుపులు కొడుతూ దినసరి కూలీగా 570 చెల్లిస్తూ చట్టానికి తూట్లు పోడుస్తున్నారు. రాత్రి పగలు అనక ట్రక్కుల కారణంగా ఇరువైపుల చింతచెట్టు, కె.జి.ఎన్ జిరాక్స్ వరకు రహదారి మొత్తంగా దెబ్బతిని వాహనదారులకు తీవ్ర అసౌకర్యం కలిసిగిస్తుందన్నారు. ప్రమాదాలు కాకుండా అధికారులు చర్యలు తీసుకొవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు సితారం దూళిపాళ, నాయకులు గుట్టమీది నరేందర్, ఉపేంద్రనాథ్‌రెడ్డి, అందె లక్ష్మణ్‌రావు, సంఘం శ్రీకాంత్, యాలల కిరణ్, మహమ్మద్ ఆరిఫ్, సుమనళిని, దేవిప్రియ బాబురావు, ఎర్రోళ్ల నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధే ప్రధాన లక్ష్యం

### సర్పంచ్ కాసుల స్వాతి రామకృష్ణ రెడ్డి



కందుకూరు, మేజర్ న్యూస్ (జనవరి 0 5): గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే ప్రధాన లక్ష్యమని సర్పంచ్ కాసుల స్వాతి రామకృష్ణారెడ్డి అన్నారు.కందుకూరు మండలం నేదునూరులో గ్రామ పంచాయతీ నిధులు 15 లక్షలతో గోపని శంకరయ్య ఇంటి నుండి బద్దుల శ్రీశైలం ఇంటి వరకు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు గాను సర్పంచ్ ఆధ్వర్యంలో శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజేష్ గౌడ్, ఉప సర్పంచ్ నల్లి శ్రీధర్ ముదిరాజ్ ,వార్డు సభ్యులు పుణ్యమూర్తి శ్యామల, పడమటి మహిపాల్ రెడ్డి, నీరటి అనిత ,అంకగల్ల కార్తికేయన్, వంగూరి యాదమ్మ, యారం జైసిందమ్మా ,వరికుప్పల బాబు ,ఎగిరేశెట్టి పద్మ, నాయకులు మిద్దె గణేష్, పొలేమోని నాగేష్, మర్ల ఆంజనేయులు , వంగూరి యాదయ్య, ఎగిరి శెట్టి శంకర్, నోముల వెంకటేష్, నీరటి వెంకటేష్, శేరిగా రాజు, గోపని జగన్ , బొర్రా రాజు, నల్లి జంగయ్య, ఆదిరాల బిక్షపతి, బుడ్డీరపు రవి తదితరులు పాల్గొన్నారు

## ఇచ్చిన మాట నిలపెట్టుకున్న సర్పంచ్ కొంతం సబితా యుగంధర్ రెడ్డి

### 35 వేలు వెచ్చించి పాఠశాల లో విద్యార్థులకు వాటర్ పిల్టర్ ఏర్పాటు





కందుకూరు, మేజర్ న్యూస్ (జనవరి 05): ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం పాఠశాలలో సర్పంచ్ కొంతం సబితా యుగేందర్ రెడ్డి విద్యార్థులకు వాటర్ ఫిల్టర్ ఏర్పాటు చేసి మాట నిలబెట్టుకున్నారు. కందుకూరు మండలం బాచుపల్లి గ్రామంలో సర్పంచ్ సబితా యుగంధర్ రెడ్డి తాను గ్రామ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వ పాఠశాలలోని చదివే పిల్లలకు తాగునీరు వాటర్ ఫిల్టర్ ఏర్పాటుకు తన సొంత నిధులతో రూ.35 వేలు వెచ్చించి ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కొప్పుల శ్రీనివాస్ గౌడ్, ఉపసర్పంచ్ ఎగిరిశెట్టి నరేష్,ఎర్ర ప్రమీల, అనిత శ్రీనివాస్, ఎగిరిశెట్టి రాజు, దువాశీ నరసింహ, చేవులపల్లి కృష్ణ, వై. మానస శ్రీనివాస్, మద్దెల శాంతమ్మ శ్రీశైలం, గ్రామ పెద్దలు సిరిగిరి కిరణ్, నాగుల రమేష్, మలగల విజయ్, యాలాల రాఘవేందర్,ఎలకలి కృష్ణా, కత్తుల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ ఫిల్టర్ నిర్మాణానికి దాతలు ముందుకు వచ్చినందుకు గ్రామ ప్రజల తరుపున ధన్యవాదములు తెలిపారు.

## వెల్స్పన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మ్యూరల్ ఆర్ట్స్ కార్యక్రమం





షాబాద్, మేజర్ న్యూస్ (జనవరి 05) వెల్స్పన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం షాబాద్ మండల పరిధిలోని నాందార్ఖాన్‌పేట, దామర్లపల్లి గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలల ప్రహరీ గోడలపై మ్యూరల్ ఆర్ట్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. 'వి వాలంటీర్' కార్యక్రమం లో భాగంగా, వెల్స్పన్ ఫ్లోరింగ్,అడ్వాన్స్ టెక్స్టైల్స్ విభాగాలకు చెందిన 40 మందికి పైగా సిబ్బంది స్వచ్ఛందంగా పాల్గొని పాఠశాల గోడలపై రంగురంగుల ఆకర్షణీయమైన చిత్రాలను చిత్రీకరించారు.ఈ మ్యూరల్ ఆర్ట్ కార్యక్రమం ద్వారా పాఠశాల వాతావరణాన్ని మరింత ఉత్సాహభరితంగా మార్చి, విద్యార్థుల్లో చదువుపై ఆసక్తిని పెంపొందించడమే ప్రధాన లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యా విలువలు, ప్రకృతి సౌందర్యం,సామాజిక సందేశాలను ప్రతిబింబించే చిత్రాలు విద్యార్థులను ఆకట్టుకునే విధంగా గోడలపై వేశారు.ఈ కార్యక్రమంలో వెల్స్పన్ ఫౌండేషన్ జనరల్ మేనేజర్ సురేఖ,అసిస్టెంట్ మేనేజర్ పవన్ కుమార్,ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ భద్రయ్య,గ్రామ సర్పంచ్, గ్రామ పంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు,పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.గ్రామ పెద్దలు, పాఠశాల యాజమాన్యం వెల్స్పన్ ఫౌండేషన్ చేపడుతున్న ఈ తరహా సామాజిక సేవా కార్యక్రమాలను ప్రశంసిస్తూ, భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలు కొనసాగించాలని ఆకాంక్షించారు.

సూర్య
11
మంగళవారం
6 జనవరి 2026

## బడంగ్‌పేట్ సర్కిల్‌లో డోర్ టు డోర్ చెత్త సేకరణకు ప్రత్యేక చర్యలు - వాణిజ్య సంస్థలు తప్పనిసరిగా యూజర్ ఫీ చెల్లించాలి.. డిప్యూటీ కమిషనర్ ఆదేశాలు

బాలాపూర్, మేజర్ న్యూస్ (జనవరి 05):బడంగ్‌పేట్ సర్కిల్ పరిధిలో పారిశుధ్య నిర్వహణను మరింత మెరుగుపరిచే దిశగా డోర్ టు డోర్ చెత్త సేకరణ వ్యవస్థను కఠినంగా అమలు చేయాలని డిప్యూటీ కమిషనర్ టీ ఎస్ వి ఎన్ త్రిల్లేశ్వర్ రావు ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు వెస్ట్ సర్కిల్16 పరిధిలోని వివిధ డివిజన్లలో పలు ప్రాంతాల( ట్రాన్స్ఫార్మర్, ఎలక్ట్రికల్) పరిశుభ్రపరిచారు.వాణిజ్య సంస్థలు, హోటళ్లు, దుకాణాలు, మార్కెట్లు, ఆసుపత్రులు, కార్యాలయాలు తదితర యూనిట్లపై ప్రత్యేక దృష్టి సారించారు.డివిజన్ నంబర్లు 57 నుంచి 62 వరకు ఉన్న ప్రాంతాల్లో పనిచేస్తున్న హోటళ్లు, రెస్టారెంట్లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, కిరాణా షాపులు, కూరగాయల మార్కెట్లు, మాంసాహార దుకాణాలు, సెలూన్లు, క్లినిక్స్, ఆసుపత్రులు, డి ఎన్ ఆర్ కేన్లు వినియోగించే సంస్థలు తప్పనిసరిగా డోర్ టు డోర్ చెత్త సేకరణ సేవలు వినియోగించి, నిర్ణయించిన యూజర్ ఫీ చెల్లించాల్సిందేనని అధికారులు స్పష్టం చేశారు. అలాగే చెత్తను రోడ్లపై, ఖాళీ స్థలాల్లో లేదా డ్రైనేజీల్లో వేయడం నిషేధమని, అలా చేసినట్లయితే జిహెచ్ఎంసి నిబంధనల ప్రకారం జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు. చెత్తను తప్పనిసరిగా తడి, పొడి చెత్తగా వేరు చేసి మున్సిపల్ సిబ్బందికి అప్పగించాలని సూచించారు.ఈ ఆదేశాల అమలులో భాగంగా డిప్యూటీ కమిషనర్ ఆధ్వర్యంలో డి ఈ ఈ, ఏ ఈ లు, (ఎస్ డబ్ల్యూ ఎం) సిబ్బంది, సానిటరీ ఇన్‌స్పెక్టర్లు, ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలు క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.నిబంధనలను అతిక్ర మించిన వాణిజ్య సంస్థలపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు స్పష్టం చేశారు. ప్రజలు, వ్యాపారస్తులు మున్సిపల్ అధికారులకు సహకరించి శుభ్రమైన బడంగ్‌పేట్ నిర్మాణానికి భాగస్వాములు కావాలని డిప్యూటీ కమిషనర్ విజ్ఞప్తి చేశారు.

# న్యూ ఇయర్ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే సబితా రెడ్డి



బాలాపూర్, మేజర్ న్యూస్ (జనవరి 05): మీర్ పేట్ డివిజన్లోని రాఘవేందర్ కాలనీ ఎస్ ఎస్ కన్వేన్షన్ హాల్ లో న్యూ ఇయర్ క్యాలెండర్ మాజీ మంత్రి, ఎమ్మెల్యే పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి చేతుల మీద గా ఆవిష్కరించారు.జిహెచ్ఎంసి శంషాబాద్ జోనల్ బడంగ్ పేట్ సర్కిల్ జిల్లెలగూడ డివిజన్లోని రాఘవేంద్ర కాలనీ ఎస్ఎస్ కన్వేన్షన్ హాల్లో బిఆర్ఎస్వి, వెల్ఫర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆవిష్కరించారు.ఈ కార్యక్రమాన్ని బిఆర్ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి రామన్ యాదవ్, మీర్ పేట్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి నేతృతంలో ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ..బిఆర్ఎస్ పార్టీ ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తోందని, పార్టీ అనుబంధ సంఘాలు సామాజిక బాధ్యతతో ముందుకు సాగుతున్నాయని ప్రశంసించారు.కొత్త సంవత్సరంలో ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని కార్యకర్తలకు సూచించారు.
కాలనివాసులకు ముందుగా ఎన్నారై సౌత్ ఆఫ్రికా బి ఆర్ఎస్ అధ్యక్షులు వంశీకృష్ణ సబితా రెడ్డిని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు తమ కాలనీలలో అనేక సమస్యలు పెండింగ్ లో ఉన్నాయని ఎమ్మెల్యే సబితా రెడ్డి దృష్టికి తీసుకురాగా, వెంటనే స్పందించి కాలనీలో ఉన్న ముఖ్య సమస్యలపై శంషాబాద్ జోనల్ కమిషనర్ చంద్రకళతో ఫోన్లో మాట్లాడారు. ఈ సమస్యలన్నీ మంత్రులతో అధికారులతో మాట్లాడి వెంటనే పరిష్కరిస్తానని, హామీ ఇచ్చారు. డ్రైనేజీ రోడ్ల పనులు గత ప్రభుత్వ హయాంలో టెండర్లు పిలిచినా, నేటి ప్రభుత్వం కాంగ్రెస్ అన్ని పనులను రద్దు చేసిందని గుర్తు చేశారు. కార్పొరేషన్లను జిహెచ్ఎంసిలో విలీనమైనందున కొన్ని సాంకేతిక సమస్యలుయాన్నాని ఒక నెలలో అధికారులందరూ పాలన గడిలోకి వస్తుందనీన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎవరికి ఇష్టం లేకుండా రాత్రికిరాత్రి నిర్ణయం తీసుకొని లోటు బడ్జెట్లో ఉన్న జిహెచ్ఎంసిలో విలీనం చేశారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అసమర్థ పాలనతో వచ్చిన నిధులను వెనక్కి వెళ్లాయని అన్నారు. అదేవిధంగా, జిల్లెల్లగూడ డివిజన్గాయత్రి నగర్ లో పద్మశాలి సంఘం రూపొందించిన న్యూ ఇయర్ క్యాలెండర్‌ను సైతం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆవిష్కరించడం విశేషం.ఈ కార్యక్రమంలో అర్కల భూపాల్ రెడ్డి, సిద్దాల బీరప్ప, దిండు భూపేష్ గౌడ్, బొక్క రాజేందర్ రెడ్డి, అనిల్ కుమార్ యాదవ్, మదారి రమేష్, సిద్దాల అంజయ్య, కాలనీ అధ్యక్షులు ఎస్. బాలరాజ్, షేర్ రమన్, సిద్దాల భారత్, మీర్ పేట్ మహిళా అధ్యక్షురాలు సునీత బాలరాజ్ కాలనీ వాసులు జనరల్ సెక్రెటరీ ఎస్.విజయ్ కుమార్, రాంప్రసాద్, శ్రీనివాస్ గుప్తా, శ్రీనివాస్ రెడ్డి, సంజీవ్ రావు, శ్రీనివాస్ రావు, ఎస్ గోపాల్, బలస రవి, మనోహర్ గుప్తా, తదితరులు పాల్గొన్నారు.

## అల్మాస్‌గూడలో నిలిచిపోయిన డ్రైనేజీ పనులు పునఃప్రారంభం

**కాంగ్రెస్ నాయకుల చొరవతో రంగంలోకి దిగిన సర్కిల్ అధికారులు**



బాలాపూర్, మేజర్ న్యూస్ (జనవరి 05):అల్మాస్‌గూడ గ్రామ పరిధిలోని వైస్సార్ పార్క్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చౌరస్తా నుంచి కోమటి కుంట చెరువు వరకు పెద్ద డ్రైనేజీ పైప్‌లైన్ ఏర్పాటు కోసం గతంలో మున్సిపల్ శాఖ దాదాపు రూ.25 లక్షల నిధులు మంజూరు చేసింది. గత నెల రోజుల క్రితం ప్రారంభమైన ఈ పనులు వివిధ కారణాలతో మధ్యలో
నిలిచిపోవడంతో, స్థానిక కాలనీల ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు,ఈ కథనాన్ని సూర్య పేపర్ లో ప్రచారించగా వెంటనే స్పందన లభించిందని పలువురు అనుకుంటున్నారు.
డ్రైనేజీ పనులు నిలిచిపోవడంతో రోడ్లు పూర్తిగా దెబ్బతిని, దుర్వాసన, ట్రాఫిక్ సమస్యలు ఏర్పడి ప్రజల దైనందిన జీవనం అస్తవ్యస్తమైంది. ఈ సమస్యను కాంగ్రెస్ పార్టీ తరపున బడంగ్‌పేట్ సర్కిల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు స్థానిక నాయకులు తెలిపారు.ఈ నేపథ్యంలో సర్కిల్ ఏఈ హరీష్, వర్క్ ఇన్‌స్పెక్టర్ వినయ్ కాంగ్రెస్ నాయకులతో కలిసి స్థల పరిశీలన చేసి, సమస్య తీవ్రతను ప్రత్యక్షంగా పరిశీలించారు. అనంతరం సంబంధిత కాంట్రాక్టర్‌ను పిలిపించి డ్రైనేజీ పనులను వెంటనే పునః
ప్రారంభింపజేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ..,డ్రైనేజీ మరమ్మత్తులు పైప్‌లైన్ పనులు ఇకపై ఎలాంటి అంతరాయం లేకుండా పూర్తిచేసి, ప్రజలకు శాశ్వత పరిష్కారం అందించాలని అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నవారు మల్లా రెడ్డి, బోయపల్లి రాఘవేందర్ రెడ్డి, దిండు శ్రీను గౌడ్, చంద్రం, చంటి, జగన్, లక్ష్మయ్య గౌడ్, షైన్ వర్గీస్, నరేష్ చారి, సునీల్, రామలింగం తదితరులు పాల్గొన్నారు.

## ఘట్‌కేసర్ సర్కిల్ నూతన డిప్యూటీ కమిషనర్ వాణిని కలిసిన మాజీ కౌన్సిలర్ సంగీత ప్రభాకర్ రెడ్డి

**★ ప్రజా సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రం అందజేత**

ఘట్‌కేసర్, మేజర్ న్యూస్ (జనవరి 05)ః ప్రజా సమస్యలను పరిష్కరించాలని ఘట్‌కేసర్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్ బొక్క సంగీత ప్రభాకర్ రెడ్డి, ఎఫ్ఎస్ సిఎస్ మాజీ డైరెక్టర్ బొక్క ప్రభాకర్ రెడ్డి ఘట్‌కేసర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ వాణికి విజ్ఞప్తి చేశారు. ఇటీవలే డిప్యూటీ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన వాణిని సోమవారం సర్కిల్ కార్యాలయంలోని ఆమె చాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఘట్‌కేసర్ డివిజన్ లో నెలకొన్న ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరించాలని వినతి పత్రం అందజేశారు. ప్రధానంగా రైల్వే బ్రిడ్జి తాగునీటి, పారిశుద్ధ్యం, డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.

## షాహిన్ నగర్‌లో మహిళ అదృశ్యం

**బాలాపూర్ పోలీసుల కేసు నమోదు ప్రజల సహకారం కోరుతున్న కుటుంబ సభ్యులు**



బాలాపూర్, మేజర్ న్యూస్ (జనవరి 05):షాహీన నగర్ లో నసీమా బేగం అదృశ్యమైన సంఘటన చోటుచేసుకుంది. బాలాపూర్ ఎస్హెచ్ఓ ఎం. సుధాకర్ వెల్లడించిన వివరాలు..బాలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో షాహిన్ నగర్ బిస్మిల్లా కాలనీలో నివాసం ఉండే నసీమా బేగం (54) అనే మహిళ తేదీ 24-08-2025 నాడు తన ఇంటి నుండి ఎవరికి చెప్పకుండా బయటికి వెళ్లి, అప్పటి నుంచి తిరిగి ఇంటికి చేరుకోలేదనీ,ఆమె కుటుంబ సభ్యులు, బంధువులు, చుట్టుపక్కల ప్రాంతాల్లో విస్తృతంగా వెతికినా నసీమా బేగం ఆచూకీ లభించలేదంటూ ఈ నేపథ్యంలో ఆమె కుమారుడు జావిద్ అలి ఇచ్చిన ఫిర్యాదు మేరకు బాలాపూర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారన్నారు. నసీమా బేగం ఆచూకీపై ఏ చిన్న సమాచారం లభించినా దర్యాప్తుకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆయన అన్నారు.పై ఫోటోలో కనిపించే మహిళ గురించి లేదా ఆమె ఉన్న ప్రాంతం గురించి ఎవరికైనా సమాచారం తెలిసినట్లయితే వెంటనే బాలాపూర్ పోలీసులకు తెలియజేయవలసిందిగా పోలీసులు కుటుంబ సభ్యులు ప్రజలను వినమ్రంగా కోరుతున్నారు. ప్రజల సహకారంతోనే ఆమెను సురక్షితంగా గుర్తించే అవకాశం ఉందని పోలీసులు పేర్కొన్నారు.

## అగ్గనూర్ ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలోసర్పంచు మంజుల ఉప సర్పంచ్ వెంకటయ్యకు సన్మానం



యాలాల మేజర్ న్యూస్ (జనవరి 05)ః అగ్గనూర్ జడ్పి హెచ్ఎస్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ బృందం నూతన సర్పంచ్ మంజుల ఉప సర్పంచ్ ఉప్పరి వెంకటయ్యను ఘనంగా సన్మానిస్తున్న అగ్గనూర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ బృందం ఇటీవలే గ్రామపంచాయతీ ఎన్నికల్లో విజేతగా నిలిచిన అగ్గనూర్ గ్రామ సర్పంచిగా మంజుల భీమప్ప ఉప సర్పంచ్ వెంకటయ్య గ్రామపంచాయతీ కార్యాలయం నందు ఏర్పాటుచేసిన సన్మాన మహోత్సవ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ బృందం వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాల అభివృద్ధికి మౌలిక వసతులు ఏర్పాటుకు గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డ్ మెంబర్స్ అందరూ సహాయ సహకారాలు అందించి పాఠశాల విద్యాభివృద్ధికి తోడ్పడాలని వారు నూతన సర్పంచిని ఉద్దేశించి మాట్లాడారు ముమ్ముందు పాఠశాల అభివృద్ధికి సహకారాలు అందించాలని కోరారు.

## అనుమతి లేకుండా నిర్మాణాలు చేపడితే చర్యలు తీసుకుంటాం మున్సిపల్ కమిషనర్ శంకర్



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (జనవరి 05)మున్సిపాలిటీ అనుమతి లేకుండా నిర్మాణాలు చేపడితే చర్యలు తీసుకుంటామని కమిషనర్ శంకర్ హెచ్చరించారు. సోమవారం మున్సిపాలిటీ లోని 12 వ వార్డు శాంతి నగర్ కాలనీ లో అనుమతులు లేకుండా చేపట్టిన సీసీ రోడ్ నిర్మాణం పనులను నిలిపి వేసినట్లు చెప్పారు. వార్డ్ లో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణానికి టియుఎఫ్ఐడిసి ద్వారా15 లక్షలు, అమృత్ పథకం క్రింద వాటర్ పైప్ లైన్ మంజూరు అయినట్లు వివరించారు. అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపట్టిన, ప్రభుత్వ ఆస్తులు ధ్వంసం చేసిన నూతన మున్సిపల్ చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు.

## ప్రజావాణికి నాలుగు దరఖాస్తులు





ఆమనగల్లు మేజర్ న్యూస్ (జనవరి 05)పట్టణంలో సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కి 4 దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీడీవో కుసుమ మాధురి చెప్పారు. అందులో రెండు పెన్షన్, ఒకటి ఇందిరమ్మ ఇల్లు, జీరో బిల్లు, ఒకటి రెవెన్యూ ఫిర్యాదులు వచ్చినట్లు ఆమె వివరించారు. సమస్యల పరిష్కారానికి ఫిర్యాదులను ఆయా శాఖల అధికారులకు పంపించినట్లు వివరించారు. కార్యక్రమంలో ఎం పి ఓ లక్ష్మణ్, ఏ ఈ లు శరత్,షాలిని, అభిషేక్, తిరుపతయ్య, ఏపిఎం నీరజ, ఏ పీ ఓ మాధవరెడ్డి, అధికారులు పాల్గొన్నారు.గ్రామాల అభివృద్ధికి కృషి చేయండి – ఎంపీడీవో కుసుమ మాధురి నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లు గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని ఎంపీడీవో కుసుమ మాధురి కోరారు. సోమవారం ఆమనగల్లు మండల పరిషత్ సమావేశ మందిరంలో నూతన సర్పంచ్ ల సమావేశం నిర్వహించారు. అనంతరం సర్పంచ్ లుగా ఎన్నికైన వారిని ఆమె సన్మానించారు. కార్యక్రమంలో మండల అధికారులు పాల్గొన్నారు.

## ముగిసిన రాజకీయ పార్టీల సమావేశం



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (జనవరి 05) మున్సిపల్ ఎన్నికల దృష్ట్యా రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు సోమవారం ఆమనగల్లు మున్సిపల్ కార్యాలయంలో అన్ని రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఇప్పటికే మున్సిపాలిటీ కి సంబంధించిన డ్రాఫ్ట్ ఓటర్ లిస్ట్ ని వార్డుల వారీగా మున్సిపాలిటీ కార్యాలయం, కలెక్టర్ కార్యాలయం, తహసిల్దార్ కార్యాలయం నందు పబ్లిష్ చేయబడినది. ఇట్టి డ్రాఫ్ట్ ఓటర్ లిస్ట్ పై సోమవారం ఆమనగల్లు మున్సిపాలిటీ కార్యాలయంలో అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో కమిషనర్ శంకర్ సమావేశం నిర్వహించగా డ్రాఫ్ట్ ఓటర్ లిస్ట్ పై ఎలాంటి అభ్యంతరాలు రాలేదని ఆయన వివరించారు. కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.